# సంచార,దళిత,పీడిత కులాల పిల్లలను చదివిద్దాం : ఎం.పి.డా.బైరెడ్డి శబరి



**నంద్యాల హాస్పటల్,మే 1,ప్రభాతవార్త:** సంచార, దళిత,పీడిత కులాల పిల్లలను చదివించి వారి భవిషత్తుకు పునాధులు వేద్దామని, ప్రతిభ చూపిన బేడ బుడగ జంగం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అంధించడం మంచి పరిణామమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు లోకసభ టిడిపి డిప్యూటి ఫ్లోర్ లీడర్ డా. బైరెడ్డి శబరి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో రాష్ట్ర బుడగ జంగం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల ప్రధానోత్సవం జరిగింది.. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం.పి. మాట్లాడుతు పిల్లలకు మీరు ఏమి ఇవ్వకపోయిన చదువు మాత్రం ఇస్తే భవిషత్తులో వారి కాళ్ళమీద వారు బ్రతకగలరని, అన్ని దానాల కన్న విద్యా దానం చాల గొప్పదని ఆమె తెలిపారు. గుప్త దానం చేసేవారు పేద పిల్లలకు విద్యాదానం చేయాలని తెలిపారు.. అనంతరం ఎం.పి.బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బేడబుడగ జంగం జాతీయ అధ్యక్షులు తాటికొండ నారాయణ, రాష్ట్ర అధ్యక్షుడు తూర్పాటి మనోహార్, కొండపల్లి గోకారి, సిరివాటి రంగస్వామి, బాదిగ సుంకన్న, పెళ్యారి కృష్ణవేణమ్మ, రేపల్లి వరలక్ష్మి, శిరిసాల జమ్మన్న, స్టార్ సొసైటి కార్యదర్శి గడ్డం సుబ్బరాయుడు, ఏకనాథం,సిరువాటి గిరిధర్, శ్రీకాంత్,వివిధ ప్రాంతాల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

– ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్

**దేవనకొండ, మే01ప్రభాతవార్త;** రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితోనే సాధ్యమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ పేర్కొన్ననరు. గురువారం పింఛన్ల పంపిణీ కార్యక్రమ్నాన మండలంలోని కొత్తపేట గ్రామంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి లబ్ధిదారులకు పింఛన్‌లను అందజేశారు. అనంతరం గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ఘోరంగా విఫలమయ్యిందని విమర్శించారు. ఎ్నకల సమయంలో ఇచ్చిన హామీలను కూడా త్వరలోనే టీడీపీ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంత రోడ్లను పట్టణ రహదారులను పూర్తిగా విస్మరించిందని, ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమణరావు, మండల టీడీపీ నాయకులు ఈదులదేవరబండ సుభాన్, కప్పట్రాళ్ల మల్లికార్జున, బడిగింజల రంగన్న, వెలమకూరు సర్పంచ్ భాస్కర్, ఎంపీటీసీ తిమ్మప్ప, బంటుపల్లి వెంకటస్వామిగౌడ్, మాజీ ఎంపీటీసీ ఆకుల వీరేష్, వివిధ గ్రామాల టీడీపీ నాయకులు నాగేష్‌నాయుడు, చిన్నరాముడు, మంచాల తిమ్మప్ప, నాగేశ్వరరావు, సుధాకర్, మహేష్, రుద్రగౌడ్, సతీష్ పాల్గొన్నారు.



# నల్లమలలో ఆనారోగ్యంతో.. పెద్దపులి మృతి

- పులిమృతిపై అన్ని విదాలుగా దర్యాప్తు చేస్తాం
- పోర్‌ఎక్స్‌ల్యాబ్ ద్వారా వివరాలను వెల్లడిస్తాం
- నెలరోజుల క్రితం మృతి చెందిన్నట్లు వెల్లడి
- అటవీశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం
- ఆత్మకూరు డిప్యూటి డైరెక్టర్ సాయిబాబ





**ఆత్మకూరు,మే01, ప్రభాతవార్త:** నల్లమల అటవీ ప్రాంతంలోని ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలోని ఆత్మకూరు రేంజ్‌లో గుమ్మడాపురం బీట్ సమీపంలో ఆనారోగ్యంతో పెద్దపులి మృతి చెందడం జరిగిందని ఆత్మకూరు వన్యప్రాని డిప్యూటి డైరెక్టర్ సాయిబాబ గురువారం వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా డిప్యూటి డైరెక్టర్ మాట్లాడుతూ పెద్దపులి మృతిపై అన్ని విదాలుగా దర్యాప్తు చేస్తున్నామన్నారు. పోర్‌ఎక్స్ ల్యాబ్ ద్వారా వివరాలను వెల్లడిస్తామని మీడియాకు తెలిపారు. ఈ పులి నెలరోజుల క్రితం మృతి చెందిన్నట్లు తెలిపారు. 30వతేది సాయంత్రం పులి మృతి చెందిన సమాచారం రావడంతో వెంటనే తమ సిబ్బందితో కలసి సంఘటన స్థలానికి చేరుకోవడం జరిగిందని గుర్తు చేశారు. వెంటనే ఈ విషయాని రాష్ట్ర అటవీశాఖ ఉన్నతాధికారులకు ఎన్‌టిసిఎ పెద్దపులుల సంరక్షణ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. పెద్దపులి మృతి చెందిన ప్రదేశానికి వెళ్లి పులి యొక్క ఎముకలు, గోర్లు వాటికి సంబందించిన చర్మం స్వాదీనం చేసుకోని వన్యప్రానుల వెటర్నరి సిబ్బందితో కలసి వాటి నమునాలను సేకరించి పోర్‌ఎక్స్‌ల్యాబ్‌కు పంపించే విదంగా చొరవ తీసుకున్నామన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో పెద్దపులి మృతిపై అన్ని విదాలుగా దర్యాప్తు చేసి పోర్ ఎక్స్ వివరాలను పూర్తి స్థాయిల అందిస్తామన్నారు. ఆడపులేనా లేక మగపులేనా అనే విషయాలు తెలుసుకునే విదంగా చొరవ తీసుకుంటామని వివరించారు. రేంజర్ పట్టాబి స్వాడ్ డిఎఫ్ఓ అటవీశాఖ సిబ్బందితో కలసి ఈ ఆపరేషన్ పూర్తి చేశామని మీడియాకు తెలియజేశారు.

## శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి

– మంచాలమ్మకు హారతులు
– ప్రత్యేకంగా ఆశీర్వదించిన పీఠాధిపతి



**మంత్రాలయం,మే 1,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బిఎస్.యడియూరప్ప,శివమొగ్గ ఎంపి రాఘవేంద్రలు గురువారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరంశ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట మేనేజర్‌లు వెంకటేష్‌జోషి,సురేష్ కోణాపూర్, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,పిఆర్ఓ వ్యాసరాజాచారి తదితరులు ఉన్నారు.



## 139వ మే డే కార్మిక దినోత్సవాలు

**కల్లూరు, మే 1, ప్రభాతవార్తః** కల్లూరు 29వ వార్డు ముజఫర్ నగర్‌లో ఉన్న ఏపీఎస్‌బిసిఎల్ లిక్కర్ గోడౌన్ నందు మే డే కారి ్మక దినోత ్సవం సందర ్భగా వైయస్‌ఆర్‌టియుసి జిల్లా అధ్యక్షులు కె భీమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జెండావిష్కరణ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయి జెండా అవిష్కరించిన వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి లక్ష్మీపురం పరిధిలో భారత్ గ్యాస్ డ్రైవర్స్ మరియు హామాలిలు యూనియన్ వారి ఆధ్వర్యంలో జెండాను అవిస్కరించిన కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఈకార్యక్రమంలో 28, 29 కార్పొరేటర్లు సంగాల సుదర్శన్‌రెడ్డి, ఇప్పల నారాయణరెడ ్డి, మాజీ సింగిల్ విండో ప్రసిడెంట్ శివశంకర్‌రెడ్డి, సత్యం రెడ్డి, అయ్యప్ప, పాణ్యం నియోజకవర్గం బిసిసెల్ అధ్యక్షులు భవానీ, ఏపీఎస్‌బిసిఎల్ హామాలి యూనియన్ కార్మికులు మల్లిఖారు ్జన, వలి, బాషా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## సెంట్రల్ వేర్ హౌస్ గోడౌన్‌లో అధికారులు, సిబ్బంది దోపిడీ..?

**నంద్యాల, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి**

దేశానికి వెన్నముక లాంటివారు రైతన్నలు. ఏ ప్రభుత్వం వచ్చినా పొగడటం తప్పా ఆచరణలో శూన్యమని తెలుస్తోంది. కొద్దిరోజులుగా చామకాల్వ నుంచి సెంట్రల్ వేర్‌హౌస్ గోడౌన్ వరకు జొన్న రైతుల ట్రాక్టర్లు నిలిచిపోవడంతో ఏమి జరుగుతుందని పాత్రికేయులు అక్కడికి చేరుకుని పరిశీలిస్తే . రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. సమస్యలు అడిగితే చెప్పాలన్నా రైతులు, హమాలీలు భయపడుతున్నారంటే వారి బాధలు ఏమిటో అర్థం చేసుకోవచ్చు. అధికారులు రైతులకు సరైన సమాచారం ఇవ్వకపోవడంతో సమస్య ఉత్పన్నం అవుతుంది. రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జొన్నలకు గిట్టుబాటు ధర కల్పించింది. నంద్యాల పార్లమెంటు పరిధిలో గోస్పాడు, నంద్యాల, గడివేముల, పాణ్యం ప్రాంతాలకు చెందిన రైతులు తాము పండించిన జొన్నలు సెంట్రల్‌వేర్‌హౌస్ గోడౌన్‌కు తరలించడంతో సమస్య మొదలైంది. ఒకసారిగా నాలుగుమండలాల రైతులు రావడంతో హమాలీలు అధికసంఖ్యలో లేక ఇబ్బందులు పడుతున్నారు. ఒక్క రైతు తమ కష్టాన్ని పాత్రికేయులతో పంచుకున్నారు. ప్రభుత్వం జొన్నలకు గిట్టుబాటు ధర కల్పించడంతో ట్రాక్టర్లు, లారీలతో తీసుకొచ్చామని రైతులు చెబుతున్నారు. జొన్నలు కాటా వేసి దించడానికి మూడురోజుల సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాక్టర్ బాడుగ, డ్రైవర్, రైతు భోజనాలు, మంచినీరు, మామూళ్లకు ఒక్కొక్కరికి రూ.3వేలు వ్యయమవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోడౌన్ లోపల మంచినీరు పట్టుకుంటే సెక్యూరిటీ అరుస్తున్నారు. మంచి నీరు కూడ డబ్బులు పెట్టి కొనాల్సి వస్తున్నదన్నారు. వేసవికాలంలో రైతులకు కనీసం భోజనం పెట్టకపోయినా మంచినీరు అందుబాటులో ఉంచలేదన్నారు. ఎండకు కూర్చొనేందుకు కూడ లేదన్నారు. రాత్రి మా బాధ శత్రువులకు కూడ వద్దంటున్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా దోపిడీకి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొ వాహనానికి సెక్యూరిటీ సిబ్బందికి 50 ఇస్తున్నామని, కాటాకు రూ.15 ఇస్తున్నామని ఆరోపించారు. రైతుపేరు, వీడియో తీసుకుందామని అడిగితే వద్దు అంటూ కంట తడిపెట్టుకుంటున్నారు. దూరంగా పోయి ఎండలోనీరు తెచ్చుకోలేక బయట చేతులు కడుక్కనే ట్యాంకుల వద్ద కొందరు రైతులు నీరు తాగడం దారుణం, ప్రతి మూడో శనివారం ఇక్కడ క్లీన్ అండ్ గ్రీన్ చేస్తున్నట్లు కనిపించడం లేదు. ప్రభుత్వ ఆశయాలు కొన్ని కార్యాలయాల్లో నేటికి అమలు కావడం లేదని తెలుస్తుంది. రైతన్నల నోట అపరదానకర్ణుడు దివంగత పార్లమెంటు సభ్యులు ఎస్‌పి.వై.రెడ్డి ఉంటే భోజనం, మజ్జిగ, మంచినీరు అందించే వారని గుర్తు చేసుకున్నారు. రైతుల నుంచి దోపిడీ అరికట్టాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని, హమాలీలను ఎక్కువ మందిని ఏర్పాటుచేయాలని రైతులు డిమాండు చేస్తున్నారు. దయగల ధర్మాత్ములు స్పందించి రైతులకు మంచినీటిసౌకర్యం కల్పించాలని పలువురు సూచిస్తున్నారు.

## సీసీరోడ్లు, డ్రైనేజీ కాల్వలకు శంఖుస్థాపన చేసి ఎమ్మెల్యే గౌరు

**కల్లూరు, మే 1, ప్రభాతవార్తః** కల్లూరు 37వ వార్డు ఆదిత్యనగర్‌లో రూ.46 లక్షలతో సీసీ రోడ్లు, కాల్వలు మరియు 34వ వార్డు గీతానగర్ జమ్మిచెట్టు నందు రూ.10 లక్షల విలువగల సీసీ డ్రైన్ భూమి పూజ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబుతోకలిసి ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, అర్బన్ వార్డు ముఖ్య నాయకులు, వార్డు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# గాలివాన.. భీభత్సం..!

- ధాన్యాన్ని కాపాడుకునేందుకు పరుగులు తీసిన రైతులు
- తడిసిన ధాన్యాన్ని కుప్పచేసుకున్న రైతులు





**రుద్రవరం, మే 1, ప్రభాతవార్త** మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం సాయంత్రం కురిసిన అకాలవర్షంతో రైతులు అతలాకుతలం అయ్యారు. గాలివాన దెబ్బకు ఆరబెట్టిన ధాన్యాన్ని కాపాడుకునేందు రైతులు పరుగులుతీశారు. ఆరబోసిన ధాన్యంపై వర్షం కురియడంతో కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊహించని విధంగా గాలివీస్తూ వాన తోడుకావడంతో ఆరుగాలం శ్రమించి పండించిన పంటను పొలాలలో, రోడ్లపై ఆరబోసుకున్న ధాన్యాన్ని వర్షానికి తడవకుండ పట్టలు కప్పుకొనే సమయానికి గాలిదేవుడు భీభత్సం చూపడంతో రైతులు పట్టాలను కప్పుకోలేకపోయారు.దీంతో ధాన్యం తడిసిపోతున్నా చూడాల్సిన పరిస్థితి నెలకొంది. తడిసిన ధాన్యాని ్న ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. రైతుల పరిస్థితి ఇలా ఉంటే మరొక వైపు పాడిరైతుల వ్యధ తీర్చలేనిది. రైతులు తాము పండించిన పంటను కోతకోసి ఆరబెట్టుకున్న పశుగ్రాసం అకాలవర్షానికి తడవడంతో పశువుల నోటికాడి కూడు, మేతలేక పశువులకు తీవ్ర ఇబ్బంది వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నీట్ పరీక్ష నిర్వహణకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్

**కర్నూలు విద్య, మే 1, ప్రభాతవార్తః** జిల్లాలో మే 4న నీట్ యూజి-2025 పరీక్షను పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను అదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నీట్ యూజి పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై చీఫ్ సూపరింటెండెంట్‌లు, లైన్ డిపార్టుమెంట్ అధికారులు, పోలీస్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 16 పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకేంద్రాలన్ని కర్నూలు నగరంలోనే ఉన్నాయన్నారు. పరీక్ష మొత్తం 4466 మంది విద్యార్థులు హాజరవుతారని ఆయన తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు అఫ్‌లైన్ విధానంలో పరీక్ష జరుగుతుందన్నారు. చెప్పారు. ఉదయం 11 గంటల నుండి విద్యార్థులను పరీక్షకేంద్రాల్లోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 1.30 గంటల తరువాత విద్యార్థులను అనుమతించరని తెలిపారు. ప్రతి నాలుగు కేంద్రాలకు ఒక జిల్లా అధికారిని నియమించామని ఏ ఒక్క చిన్న సంఘటన కూడ జరగకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టరు అధికారులను అదేశించారు. ప్రతి కేంద్రానికి ఒక సిఐ లేదా ఎస్ఐ స్థాయి పోలీస్ అధికారిని నియమించడం జరిగిందన్నారు. అలాగే సెంటర్ అబ్జర్వర్‌ను కూడ నియమించామన్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బిఎన్‌ఎస్‌ఎస్ సెక్షన్ విధించి కట్టదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని తహశీల్దార్‌లు, పోలీస్ అధికారులను అదేశించారు. కస్టోడియన్ బ్యాంకు వచ్చిన పరీక్షా పేపర్లను పోలీస్ సహకారంతో తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో వీల్‌ఛైర్‌లు ఏర్పాటు చేయాలని అధికారులను అదేశించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ వుశేన్ పీరా, డిఎస్పీ బాబు ప్రసాద్, డిఆర్వో వెంకట నారాయణమ్మ, నోడల్ అఫీసర్ పాయల్ ప్రిదర్శిని, డిఈఓ శామ్యూల్ పాల్ తదితరులు పాల్గొన్నారు.



## బేతంచెర్లలో వడగండ్ల వాన

**బేతంచెర్ల, మే1, ప్రభాతవార్త:** మండుటెండలు ఒక పక్క జనాలను ఇబ్బంది పెడుతుంటే ఒక్కసారిగా గురువారం వడగండ్ల వాన కురవడం జరిగింది. దీంతో వేసవి తాపానికి ఉక్కిరిబిక్కిరవుతున్న దిన కూలీలు, వ్యవసాయ కూలీలు, జంతువులు, పశుపక్ష్యాదులు సైతం ఊపిరి పీల్చుకున్నాయని చెప్పవచ్చు. అయితే ఈ అకాల వర్షం మామిడి పండ్ల రైతుల పట్ల మాత్రం తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని వాపోతున్నారు. ఇప్పటికే మామిడి పంట అంతంతమాత్రమే ఉండడం దీనికి తోడు అడపాదడపా అకాల వర్షాలు పడి ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. దీంతోపాటు వడగండ్ల వర్షం మరింత నష్టాన్ని కలిగించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు.



## హత్యకేసులో ఇద్దరు ముద్దాయిలకు యావజ్జీవకారాగారశిక్ష

– నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు తీసుకున్న పోలీసు అధికారులను అభినందించిన ఎస్‌పి

**నంద్యాల, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి**

డోన్ మండలం గుండాల గ్రామానికి చెందిన బోయగుడిమిరాళ్ల కౌలుట్లను 2016 మే 15న రైల్వేస్టేషన్ సమీపంలో మురికికాలువ వద్ద తలపై బండరాయితో విచక్షణా రహితంగా కొట్టి హత్య చేసి కాలువలో పడవేశారు. ఈ మేరకు మృతుడి కుమారుడు బోయగుడిమిరాళ్ల కాంతారావు ఫిర్యాదు మేరకు డోన్‌మండలం కొత్రయి గ్రామానికి చెందిన మాదిగనరేష్, ఇదే మండలంలోని గుమ్మకొండ గ్రామనికి చెందిన హరిజన నాయకంటి బాలమద్దులేటి అలియాస్ కంకరబాలమద్దిలపై కేసు నమోదైంది. ఈ కేసు పూర్వాపరాలను పరిశీలించి కర్నూలు జిల్లా కోర్టు జడ్జి కబర్ది విచారణ జరిపి ముద్దాయలుపై నేరం రుజువుకావడంతో ఇరువురికి యావజ్జీవశిక్ష విధిస్తూ గురువారం తీర్పునిచ్చారు. ఈ మేరకు జిల్లా ఎస్‌పి అదిరాజ్‌రాణాసింగ్ నిరంతర పర్యవేక్షణలో డోన్ డిఎస్‌పి శ్రీనివాసులు సూచనలతో హత్యకేసులో దర్యాప్తు, సాక్షాలు సేకరించడం, సాక్షులను కోర్టులో హాజరుపరిచేందుకు కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్‌పి అభినందించారు.

**నేరస్తుల గుండెల్లో గుబులు:** నేరం చేసేవారు ఎంతటివారైనా ఉపేక్షించకుండ ప్రత్యేక నిఘా, శాస్త్రసాంకేతికతతో దర్యాప్తు చేసి శిక్షపడేలా నంద్యాల జిల్లా పోలీసులు చర్యలు తీసుకోవడంతో ప్రజల్లో చట్టంపై, పోలీసులపై గౌరవం పెరగడం, నేరస్తుల గుండెల్లో గుబులు పుటించడంలో పోలీసులు సఫలమయ్యారని ప్రజలు పేర్కొనడం విశేషం.

## స్విమ్మింగ్ పూల్ లో పడింది బాలుడు మృతి.

**ఆదోని రూరల్ మే 1 ప్రభాతవార్త** మండల పరిధిలోని ఇస్వి సమీపాన ఉన్న స్విమ్మింగ్ పూల్ లో బాలుడు పడి మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఆదోని పట్టణంలోని ఇంద్ర నగర్ కు చెందిన రవి తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇస్వి సమీపంలో ఉన్న స్విమ్మింగ్ పూల్ లో పిల్లలు ఆడించేందుకు తీసుకెళ్లగా రవి తన కుమారుడు ప్రిన్స్( 6) స్విమ్మింగ్ పూల్ లో వదిలి బాలు తీసుకురావడానికి వెళ్లగా బాలు తీసుకొని వచ్చి చూసిన తర్వాత బాలుడు కనపడకపోవడంతో స్విమ్మింగ్ పూల్ లో వెతకగా తన కుమారుడు మృతదేహం లభ్యమయ్యింది దీంతో ఆ దంపతులు కన్నీరు మున్నీరయ్యారు.



## అమరావతికి సచివాలయ సిబ్బంది!

**నంద్యాల, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి**

అమరావతికి దేశప్రధాని నరేంద్రమోదీ వస్తున్న సందర్భంగా నంద్యాల నుంచి సచివాలయ సిబ్బంది రెండు బస్సుల్లో వెళ్తున్నారు. నంద్యాల మున్సిపల్ కమీషనర్ ఆదేశాలమేరకు సచివాలయ సిబ్బంది వెళ్తున్నట్లు సమాచారం. నంద్యాలలో టిడిపి నాయకులు, కార్యకర్తలు వెళ్లకపోయినా సచివాలయ సిబ్బంది వెళ్లడం విశేషం. నంద్యాల మున్సిపల్ కార్యాలయం వద్ద కొందరు సచివాలయ సిబ్బంది బస్సుకోసం నిరీక్షించారు. కమిషనర్ ఆదేశాలతో వెళ్తున్నారా, ఎవరు చెప్పింటే వెళ్తున్నారు అన్నది అర్థం కాని పరిస్థితి. ఈ కార్యక్రమానికి సచివాలయ సిబ ్బంది వెళ్లవచ్చా అన్న సమస్యలు తలెత్తుతున్నాయి.



# కోడుమూరులో.. రెప .. రెపలాడిన ఎర్ర జెండాలు

**- ఎరుపుమయమైన ప్రధాన రహదారులు - మేడే సంబరాలతో కార్మిక సంఘాలు**

**కోడుమూరు,మే 1, ప్రభాతవార్త :** ప్రపంచ 139వ కార్మిక దినోత్సవ వేడుకలు గురువారం కోడుమూరులోని వామ పక్షాలు ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక సిపిఐ,సిపిఎం పార్టీల అనుబంధ సంస్థలల్లోని ఎఐటియుసి,సిఐటియుసి కార్మిక సంఘాల దగ్గర ఆ పార్టీ జిల్లా నాయకులు ఎర్ర జెండాలను ఎగుర వేశారు. మేడే వేడుకల సందర్భంగా స్థానిక వామ పక్షపార్టీల ప్రతినిధులు వారి పార్టీ కార్యాలయాల దగ్గరతో పాటు ప్రధాన రహదారుల దగ్గర అంతా ఎరుపు మయం చేశారు. స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం దగ్గర ఎపి రైతు సంఘం ప్రధాన కార్యదర్శి జగన్నాథమ్ ఎర్రజెండాను ఎగుర వేశారు. అదే విధంగా పట్టణంలో సిపిఐ అనుబంధ సంస్థలకు చెందిన 9 చోట్ల కార్మిక సంఘాల ప్రతినిధులు ఎర్రజెండాలను ఎగురు వేశారు. అనంతరం కార్మికుల నుద్దేశించి విప్లవనాయకులు జగన్నాథమ్ ప్రసంగించారు. కార్మిక సంక్షేమాల కోసం అలుపెరగకుండా పోరాటాలు సాగిస్తూ పాలక వర్గాలపై ఒత్తిడి తెచ్చి వారి సంక్షేమ బాటలు వేసిన కమ్యూనిస్టు పార్టీల త్యాగాలను ఎన్నటికి మరువలేనివన్నారు. అదే స్ఫూర్తితో నేడు కూడా అదే బాటపై భారతకమ్యూనిస్టు పార్టీ కార్మిక సంక్షేమానికి వెన్నంటి ఉంటుందని గుర్తు చేశారు. ప్రస్తుత కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంఘాల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయన్నారు. దేశంలో లక్షలాధి పరిశ్రమలు మూతపడిని తిరిగి తెరిపించలేక పోతున్నాయని, దీంతో కార్మికుల జీవితాలు దినదిన గండంలా మారాయన్నారు. కార్మిక సంక్షేమాన్ని అనదొక్కే పాలక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించాల్సిన అవసరం ఎంతైన ఉందని పిలుపునిచ్చారు. అనంతరం కార్మిక సంఘాల ప్రతినిధులంతా కార్మిక ఐక్యత వర్దిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అలాగే స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం దగ్గర కూడా ఆ పార్టీ జిల్లా నాయకులు ఎస్.ఎ సుబాన్ ఎర్రజెండాను ఎగరు వేశారు. ఈ వేడుకలకు స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి, ఎద్దుల సూర్యారెడ్డి,ఉపాధ్యాయ సంఘం నాయకులు హెచ్.తిమ్మన్నలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం కార్మిక సంఘాలు పట్టణ పురవీధుల గుండా భారీ ప్రదర్శనలు నిర్వహించారు. ప్రదర్శనల్లో విప్లవ గీతాలను పాడు కుంటూ డప్పుచపట్లు వేసు కుంటూ చిందులు వేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమాలల్లో వామపక్షాల నాయకులు,వాటి అనుబంధ సంస్థల ప్రతినిధులు బి.క్రిష్ణ,హమాలి రాజు, దూళ్ల భాస్కర్, ఎం.రాముడు, గడ్డం నాగరాజు,మధు,బజారి, ఏడుకొండలు, క్రిష్ణ, దస్తగిరి, సుంకన్న,కాజా,చిన్న,నరసింహా,రామచంద్రుడు,నాగరాజు,రంగడు,తిప్పన్న,మద్దిలేటి,మహిళా కార్మిక సంఘం నాయకురాలు సులోచన తదితరులు పాల్గొన్నారు.

## బేతంచెర్లలో ఘనంగా మే డే వేడుకలు



**బేతంచెర్ల, మే1, ప్రభాతవార్త:** పట్టణంలోని సీఐటీయు కార్యాలయం వద్ద, ఏఐటీయుసీ కార్యాలయం వద్ద కార్మిక సంఘాల ప్రతినిధులు మే డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. సీఐటీయు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయన్నారు. కార్మిక హక్కులను సాధించేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అలాగే ఏ ఐటీయుసీ ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాతబస్టాండ్ నందు నంద్యాల జిల్లా సీపీఐ కార్యదర్శి రంగనాయుడు, ఏఐటీయుసీ ప్రతినిధులు మాట్లాడుతూ కార్మికులకు కల్లబొల్లి మాటలు చెప్పడం తప్ప కనీస వేతనాలు అమలుచేసిన దాఖలాలు ఏ పాలక ప్రభుత్వానికిలేవన్నారు. పాలక ప్రభుత్వాల మెడలు వంచేందుకు కార్మిక సంఘాలన్ని ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఎం నాయకులు ఎల్లయ్య, వై.బి.వెంకటేశ్వర్లు, మధుశేఖర్, రామాంజనేయులు, సీపీఐ నాయకులు భార్గవ్, ఏఐటీయుసీ నాయకులు తిరుమలేష్, దస్తగిరి, ఎస్టీయు నాయకులు ఆజామ్‌బేగ్, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల సాధన కోసం ఉద్యమిద్దాం..



**దేవనకొండ, మే01, ప్రభాతవార్త;** కార్మికుల హక్కుల సాధన కోసం ప్రతిఒక్కరూ పోరాడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటిశెట్టి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎం.నరసారావులు అన్నారు. గురువారం మే డే 139వ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవనకొండలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో మరియు హమాలీ కార్మికుల సమక్షంలో పలుచోట్ల అరుణ పతాకాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు, హమాలీ కార్మికులు సాహెబ్, రామ్‌లక్ష్మణ్, గంగన్న, రంగయ్య, ఉస్మాన్, గోపాల్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

**- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో...** దేవనకొండలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెండాను ఆవిష్కరించారు. స్థానిక దేవనకొండ క్రాస్ రోడ్డు వద్ద అన్నదాన కార్యక్రమాన్ని సీఐ వంశీనాథ్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటిశెట్టి, సీపీఐ మండల కార్యదర్శి నరసారావు, ఆటో కార్మికులు, హమాలీ కార్మికులు, ఏఐటీయూసీ నాయకులు దస్తగిరి, బడేసాహెబ్, రామ్ లక్ష్మణ్, గంగన్న, మల్లికార్జున, రంగయ్య, వెంకటేశులు, దస్తగిరి, రామస్వామి, మురళి, రమేష్, ఇస్మాయిల్, మాదన్న తదితరులు పాల్గొన్నారు.

## బన్నాల్ క్లాసెస్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



**కర్నూలు విద్య, మే 1, ప్రభాతవార్తః** నిబంధనలకు విరుద్దంగా ప్రభుత్వ గుర్తింపు లేకుండా అడ్మిషన్లు చేసుకుంటున్న బన్నాల్ క్లాసెస్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) జిల్లా ఉపాధ్యక్షుడు రమణ కుమార్ డిమాండ్ చేశారు. కర్నూలు పట్టణంలో టౌన్ మోడల్ కళాశాల ఆవరణంలో ఆర్ఐఓ గురువయ్యశెట్టికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా రమణ కుమార్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్దంగా నీట్, జేఈఈ మెయిన్స్ అకాడమి అని అక్రమ అడ్మిషన్‌చేసుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న బన్నాల్ క్లాసెస్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. బూస్ట్ పేరుతో 10వ తరగతి విద్యార్థులకు స్కాలర్‌షిప్ టెస్టులు నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి మాయమాటలు చెప్పి అడ్మిషన్లు చేసుకుంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు అస్లాం బాష తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు



**గడివేముల, మే01, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో గురువారంనాడు సీఐటీయూ, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 139వ మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు నరసింహానాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులతో కొత్త బస్టాండు సర్కిల్‌లో జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడివేముల మండలంలో మే డేను ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అలాగే 8 గంటల పని కోసం కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న ఈ మే డేను ప్రతిఒక్క కార్మికుడు పండగలా జరుపుకోవాలన్ననరు. రాబోవు రోజుల్లో కార్మికులు కర్షకులు ఏకమై కార్మికుల సమస్యల కోసం పోరాటాలు చేయాలన్ననరు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కారిమకులపై ఎన్నో పనులు బరాయిస్తూ కొత్త చట్టాలు తెస్తూ కార్మికులకు వేతనాలు పెంచకుండా కార్మిక సమస్యలు పట్టించుకోకుండా కార్మికులపై భారాలు వేస్తున్నారని, కాబట్టి రాబోవు రోజుల్లో కార్మికులందరూ ఏకమై సమస్యల కోసం పోరాటాలు చేయాలన్నారు. ఆటో యూనియన్ నాయకులు సోమన్న, రాజు, గోకర్ణ, హుసేన్, చంద్ర, ఆశావర్కర్స్ చెన్నమ్మ, ఆశాబి, బుక్ కీపర్స్ రామ్, మద్దిలేటి, గోపి, వెంకటేశ్వర్లు, ఆటో కార్మికులు, పంచాయతీ కార్మికులు, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రూపకల్పనే కార్మిక దినోత్సవము



**కోవెలకుంట్ల, మే 1,ప్రభాతవార్త :** అంబేద్కర్ మహానుబావుడే కార్మిక దినోత్సవమునకు రూపకల్పన చేశారని రిటైర్డ్ ఉపాధ్యాయుడు పాలూరు వెంకటయ్య అన్నారు. గురువారము కార్మిక దినోత్సవమును పురస్కరించుకుని స్థానిక జమ్మలమడుగు చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ల అర్పించారు. అనంతరము అక్కడ ఉన్న కార్మికులతో కలిసి మే దినోత్సవమును జరుపుకున్నారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ అంబేద్కరు అనే మహానుబావుడు లేకుంటే మన రాజ్యాంగము లేదు ఇలాంటి కార్మికుల పండుగలులేవన్నారు అందుకే కార్మికు దినోత్సవము రోజున కూడా అయనను స్మరించుకుంటున్నామని చెప్పారు.

## ప్రధాని మోధీ పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



**కర్నూలు హాస్పిటల్, మే 1, ప్రభాతవార్తః** అమరావతి రాజధాని పనుల ప్రారంభానికి మే 2 తేది రాష్ట్రానికి వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి ఘనస్వాగతం పలకడంతో పాటు వేలాది మంది పాల్గొని సభను విజయవంతం చేద్దామని రాష్ట్రంలోని నాయిబ్రహ్మణ సోదరి సోదరులందరికి, కూటమి నాయకులకు రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా రాష్ట్ర డైరెక్టర్ నాయి బ్రహ్మణ కార్పొరేషన్ పాలకవీటి విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఒక కుటుంబం నివసించేందుకు మంచి ఇళ్లు ఉండాలని ఎలా అనుకుంటామో ప్రజలు గర్వంగా చెప్పుకోవడానికి కూడ రాజధాని ఉండాలి అభివృద్ధి వికేంద్రీకరణ ఎన్డీయే విధానం కాబట్టి 2014 నుంచి కేంద్ర సంస్థలు ఉత్తరాంధ్ర, కోస్తా, సీమ జిల్లాల్లో నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన పదినెలల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చుకుంటూ ముందుకెళ్తున్నామని తెలిపారు.

## మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కొరకు ఉద్యమించాలి

**మేడే సంబరాలలో పాల్గొన్న 16వ వార్డు కౌన్సిలర్ కురుపాటి విజయ్‌చౌదరి**



**ఆత్మకూరు,మే01,ప్రభాతవార్త:** పెట్టుబడిదారి విదానానికి, శ్రమ దోపిడికి వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలు నిర్వహించాలని సిఐటియు జిల్లా అద్యక్షులు ఏసురత్నం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్, జిల్లా నాయకులు పుల్లారెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శిలు రజాక్ , రామ్ నాయక్, ఉపాధ్యాక్షులు రణదీర్‌లు అన్నారు. 139వ మేడే సందర్భంగా ఆటో, హమాలీ యూనియన్‌ల దగ్గర 16 కేంద్రాలో జెండావిష్కరణలు చేయడం జరిగింది. అనంతరం సిఐటియు కార్యాలయం నుంచి బస్టాండ్, గౌడ్‌సెంటర్, పాతబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు తమ హక్కులను సాధించుకున్న రోజు మేడే అన్నారు. 139 సంవత్సరాల క్రితం అమెరికా దేశంలో చికాగో నగరంలో పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా ఎనిమిగి గంటల పనికోసం మహత్తర పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. కార్మికుల హక్కుల కోసం కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాస్కర్, నాగేశ్వరరావు, ఇస్మాయిల్, జబివుల్లా, సద్దాం, మల్లయ్య, పుల్లయ్య, చాంద్, మాబాష, వీరన్న, సి.వెంకటేశ్వర్లు, రఫీ, కలిముల్లా, రాంబాబు, సువరణమ్మ, మంజుల, బారతి, తదితరులు పాల్గొన్నారు.

**కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ముందుంటా...**
**16వ వార్డు కౌన్సిలర్ కురుపాటి విజయ్‌చౌదరి**

మేడే సందర్బంగా పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు ట్రాలీ ఆటో యూనియన్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి 16వ వార్డు కౌన్సిలర్ కురుపాటి విజయ్‌చౌదరి హజరైయ్యారు. ముందుగా సిఐటియు నాయకులతో కలసి జెండా ఆవిష్కరణ చేసి ఎర్రజెండాకు జోహర్లు చేశారు. ఈ సందర్బంగా వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మేడే సంబరాలు ప్రపంచ వ్యాప్తంగా పెద్దఎత్తున్న నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ వంతు సహాయ సహకరాలు ఎప్పుడు ఉంటాయని వివరించారు. ఆటో కార్మికులు, ట్రాక్టర్ డ్రైవర్లు వివిద రంగాలలో పనిచేసే కార్మికులందరిని ఆదర్శంగా తీసుకోని వారికి ఉపాధి అవకాశాలు కల్పించిన్నప్పుడే నిజమైన నాయకుడిగా సమాజంలో గుర్తింపు ఉంటుందని తెలియజేశారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారం

**- కురువ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.పాపారాయుడు**



**గడివేముల, మే01, ప్రభాతవార్త;** ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సామాజిక వర్గానికి చెందిన అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో పారితోషకం బహుమతులు అందజేస్తామని కురువ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.పాపారాయుడు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ అకాడమిక్ (2024-25)లో పదో తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం వారు ప్రతిభా పురస్కారాలు ఆహ్వానం పలుకుతున్నట్లు చెప్పారు. పదిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారు 500కు పైగా, ప్రయివేట్ పాఠశాలల్లో చదివిన విద్యార్థుఉ 550 మార్కులకు పైనా, అలాగే ఇంటర్మీడియెట్‌లో రెండు సంవత్సరాలు కలిపి ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులు 850 మార్కులు, ప్రయివేట్ కళాశాలల్లో చదివిన వారు 900 మార్కులు పైగా వచ్చినవారు అర్హులన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవలన్నారు. ప్రతిభా పురస్కారాలకు అర్హులైన విద్యార్థులు తమ మార్కుల మెమోను, అలాగే కులం సర్టిఫికెట్ జిరాక్స కాపీని ఈనెల 5వ తేదీలోపల 9440756199, 9032741194 నంబర్‌లకు వాట్సాప్ ద్వారా తెలియజేయాలన్నారు. మెరిట్ సాధించే విద్యార్థులకు ఇలాంటి ప్రతిభా పురస్కారాలు అందజేయడంతో విద్యార్థుల్లో ఉత్సాహం కలిగి ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకుంటారని చెప్పారు. ఈ ప్రతిభా పురస్కారాలు, పారితోషకాలు అర్హులైన విద్యార్థులకు అందజేసేందుకు ఆమోదయోగ్యమైన ఒక తేదీని త్వరలోనే తెలియజేస్తామన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందజేస్తామన్నారు.

## ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



**కోవెలకుంట్ల,మే 1,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు భగత్సింగ్ హమాలీ వర్కర్సు యూనియన్ అద్వర్యంలో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు కరీంభాష చెప్పారు. శుక్రవారము కార్మిక దినోత్సవమును పురస్కరించుకుని స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్బ ముదా కార్మికుల జెండాను భగత్సింగ్ యూనిన్ అద్యక్షులు కార్యదర్శులు కమ్మగిరిరాముడు, చక్రవర్ధ, కరీంభాషలు అవిస్కరించారు. ఈసందర్బముగా పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు.

## ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు



**ఆదోనిలీగల్, మే01, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలో గురువారంనాడు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో 139వ మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక భీమాస్ సర్కిల్ వద్ద మే డే ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అఖండ, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి వెంకప్ప జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదోనిలో మే డేను ఘనంగా నిర వ్హించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అలాగే 8 గంటల పని కోసం కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న ఈ మే డేను ప్రతిఒక్క కార్మికుడు పండగలా జరుపుకోవాలన్ననరు. రాబోవు రోజుల్లో కార్మికులు కర్షకులు ఏకమై కార్మికుల సమస్యల కోసం పోరాటాలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కారిమకులపై ఎన్నో పనులు బరాయిస్తూ కొత్త చట్టాలు తెస్తూ కార్మికులకు వేతనాలు పెంచకుండా కార్మిక సమస్యలు పట్టించుకోకుండా కార్మికులపై భారాలు వేస్తున్నారని, కాబట్టి రాబోవు రోజుల్లో కార్మికులందరూ ఏకమై సమస్యల కోసం పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మణి, మహాదేవమ్మ, ఐఎఫ్‌టీయూ నాయకులు కుమార్, నారాయణ, వీరన్న, నభి, హనుమంతు, పీడీఎస్‌యూ నాయకులు మహేంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆస్పరిలో ఘనంగా 139వ మేడే సంభరాలు



**ఆస్పరి,మే 7,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో 139వ మేడే ఉత్సవాలను సిఐటియూ,ఏఐటియూసి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గురువారం సుందరయ్య భవనం ముందు సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ, బస్టాండు దగ్గర సిపిఐ జిల్లా సమితి సభ్యులు నాగేంద్రయ్య, ఏఐటియూసి తాలుకా అధ్యక్షుడు కృష్ణమూర్తి ఎర్రజెండా ఆవిష్కారించారు. అలాగే జోహరాపురంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మల్లేష్, కైరుప్పల గ్రామంలో సిపిఇఐ మండల కార్యదర్శి విరుపాక్షి జెండాను ఎగురవేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 1886మే 1వ తేదీన పాలకవర్గాల దమన కాండాలో చికాగో నగరం అమెరికా దేశంలో కార్మీక వర్గం రక్తం చిందించిదని,ఉరికొయ్యలనుసైతం లెక్క చేయక సాధించిన పోరాట ఫలితంగానే మేడే జరుపుకుంటున్నామన్నారు. కార్మీక వర్గం పోరాడి సాధించిన 44 కార్మీక చట్టాలలో 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ మిగితా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా అమోదించి అమలు చేయడం వలన కార్మీకులు కట్టు బానిసలుగా బతుకుతున్నారన్నారు. మేడే స్ఫూర్తిగా పోరాడి దామని వారు పిలుపు నిచ్చారు. రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి రంగస్వామి,, మధురెడ్డి, డివైఎఫ్ఐ నాయకులు మసాలరవి, ఇబ్రహీం, ఈరన్న,వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బోడబండలో రోడ్డుపనులకు భూమి పూజ



**: ఎమ్మెల్యే బి.వి జయ నాగేశ్వరరెడ్డి**

**ఎమ్మిగనూరు రూరల్ మే 1 ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు మండలంలో బోడబండ గ్రామంలోని శ్రీ మరెమ్మ అవ్వ దేవస్థానం వద్ద పంచాయతీరాజ్ నిధులతో 10 లక్షల విలువతో దిది రోడ్ పనులను ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర రెడ్డి భూమి పూజ చేశారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామాల అభివృద్ధి తెదేపా పార్టీకి పట్టుకొమ్మలు లాంటివని ప్రజల జీవితాల్లో సౌకర్యం నింపండమే టీడీపీ ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామస్తులకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, ఇచ్చిన మాట ప్రకారమే ప్రతి గ్రామంలో అన్ని రకాల వసతులు కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామసచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఓ

**రుద్రవరం, మే 1, ప్రభాతవార్త**

మండలంలోని చిన్నకందుకూరు గ్రామసచివాలయాన్ని గురువారం ఎంపిడిఓ భాగ్యలక్ష్మి తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేసి మనమిత్ర క్యాంపెయిన్ సర్వే, వర్క్‌ఫ్రం హోం, హౌస్‌ఓల్డ్ జియోట్యాగింగ్ సర్వే, ఆధార్‌లేని పిల్లల వివరాలు, ఎస్‌పిసిఐ అకౌంట్స్ యాక్షన్ టేకెన్ రిపోర్టు, తదితర సర్వేలపై సర్వేలు ఏవిధంగా చేస్తున్నారన్నది సిబ్బందిని అడిగి తెలుసుకుని సూచనలు ఇచ్చారు. మండలంలోని కోటకొండ ఎస్‌సికాలనీని సందర్శించి తాగునీటి సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రుద్రవరం మండలానికి సంబంధించి మొత్తం పెన్షన్లు 6,159 ఉండగా గురువారం 5,592 పెన్షన్లను పంపిణీ చేసి 90.79శాతంలో నిలిచినట్లు ఎంపిడిఓ భాగ్యల క్ష్మి తెలిపారు.

## కార్మీక చట్టాల పరిరక్షణకు ఉద్యమాలు చేపడుదాం



**వత్తికొండ,మే 1,ప్రభాతవార్త:** కార్మీక చట్టాల పరిరక్షణకు ఉద్యమాలు చేపడుదామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, ఏఐటియూసి జిల్లా డిప్యూటి కార్యదర్శి ఎన్.కృష్ణయ్య పిలుపు నిచ్చారు. గురువారం 139వ మేడే సంధర్భంగా పట్టణంలో పలుచోట్ల ఎర్ర జెండాలతో భారీ ర్యాలీ చేసి అనంతరం జెండావిష్కరణ చేశారు. ఈ సంధర్భగా ఆయన మాట్లాడుతు అమెరికాలోని చికాగో నగరంలో 1886లో మొట్టమొదట ఆవిర్భవించిన ఏకైక కార్మీక సంఘం ఏఐటియూసి అన్నారు. ఏఐటియూసి ఆవిర్భావం నుండి నేటి వరకు ప్రపంచ కార్మీకులారా ఏకంకండి అంటూ కార్మీక హక్కుల సాధనకై అనేక ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి నియోజకవర్గం కార్యదర్శి గంగన్న, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబిఐరసూల్, డి.రాజాసాహెబ్,కారుమంచి, తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, జిల్లా సమితి పసభ్యులు గురుదాస్, కారన్న, పెద్ద ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయానికి భద్రత

**-కిటికీలు, తలుపులు ఏర్పాటు -వార్త ప్రభావం**



**రుద్రవరం, మే 1, ప్రభాతవార్త :** రుద్రవరం మండలంలోని 2,3 సచివాలయాల భవనాలకు కిటికీలు, తలుపులు లేకపోవడంతో కోతుల బెడద అధికమైందని గతనెల 5న వార్తదినపత్రికలో 'సచివాలయంపై వానరాల దాడి' అనే శీర్షికన వార్త ప్రచురితమైంది. ఈ వార్తలో కిటికీలు, తలుపులు, వెంటిలేటర్లు లేకపోవడంతో కోతులు కార్యాలయంలోనికి ప్రవేశించి రికార్డులను చెల్లాచెదురు చేస్తుండటంతో అభద్రతాభావం నెలకొందని వార్త రూపంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో సంబంధిత అధికారులు స్పందించి కిటికీలకు తలుపులు ఏర్పాటుచేయడంతో సమస్య పరిష్కారం మైంది. సచివాలయాల్లో నెలకొన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించిన వార్తదినపత్రికకు ప్రజలు, సచివాలయ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## కార్మికుల హక్కులకు నష్టం కలిగించే లేబర్ కోడ్‌ల రద్దుకు ఉద్యమించండి



**రుద్రవరం, మే 1, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన రుద్రవరంలో 139వ మేడేను పురస్కరించుకుని గురువారం జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటోవర్కర్లు, ఆశవర్కర్లు, రైతుసంఘం నాయకులు పాల్గొన్నారు. ఆటోయూనియన్ అధ్యక్షులు అప్పలరాజు అధ్యక్షతన జరిగిఇ కార్యక్రమంలో రైతుసంఘం జిలా్ల సహాయకార్యదర్శి రామచంద్రుడు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 42రకాల కార్మికుల హక్కులను హరించేందుకు నాలుగు లేబర్‌కోడ్‌లను అమలుచేసేందుకు యత్నిస్తున్నారని, వ్యతిరేకించేందుకు కార్మికులు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజలందరికీ అన్నంపెట్టే అన్నదాతలు పండించిన అన్నిరకాల పంటలకు మద్దతు ధర నిర్ణయించి చట్టబద్దత కల్పించాలని డిమాండు చేస్తున్న రైతులపై పోలీసుల దమనకాండ కొనసాగిస్తున్నారని విమర్శించారు. వ్యవసాయరంగంలోని మార్కెట్లను కార్పొరేట్లో దోపిడీకి అనుకూలంగా మారుస్తున్నారని, దేశంలో నిరుద్యోగం, పేదరికం, ఆకలి చావులు పెరుగుతున్నాయన్నారు. విద్య, వైద్యం, కూడు, గూడు గుడ్డలాంటి సౌకర్యాలు అందక ప్రజలు ఉద్యమాల బాట పడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా నాయకులు శంకర్, ఆటో యూనియన్ కార్యదర్శి లాలు, గంగయ్య, ముసలయ్య, దేవరాజ్, వాసు, తిరుమలయ్య, ఆశవర్కర్లు, యూనియన్ నాయకురాలు దస్తగిరమ్మ, సరస్వతి, సుజాత, తదితరులు పాల్గొన్నారు. అలాగే కొత్తూరు గిరిజన గూడెంలో సిపిఎం జెండాను ఆవిష్కరిం చారు. ఈ కారయక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు రామచంద్రుడు, సిపిఎం నాయకులు హనుమంతు, అల్లూరయ్య, రామాంజి, అంజి, గిరిజనులు పాల్గొన్నారు.

## భారీగా విజయవాడకు తరలివెళ్ళిన టిడిపి నాయకులు




**తుగ్గలి,మే 1,ప్రభాతవార్త:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 2వ తేదీన అమరావతికి వస్తుండడంతో మండలం నుండి భారీగా తెలుగుదేశం పార్టీ నాయకులు అమరావతికి బయలుదేరారు. గురువారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సును తహసిల్దార్ రమాదేవి ప్రారంభించారు. ఈ సంధర్భంగా టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్‌నాయుడు మాట్లాడుతు రాష్ట్ర రాజధాని నిర్మాణానికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శంకుస్థాపనలు చేయనున్నారని అందుకు భారీగా తరలి వెళుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.వెంకట్రాముడు, మాజీ ఎంపిపి చంద్రశేఖర్‌యాదవ్, మాజీ ఎంపిటిసి పల్లె వెంకటేష్, తెలుగుయువత అధ్యక్షులు సత్యప్రకాష్, డీలర్ తిమ్మప్ప, రాంపల్లి శ్రీనువాసులు,ఉప్పరపల్లె మనోహర్, బెస్త కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవ హృదయం అన్నింటికంటే మోసకరమైనది

**- దైవ ప్రసంగీకులు పాస్టర్ తిమోతి**

**ఆదోనిలీగల్, మే01, ప్రభాతవార్త;** ప్రస్తుత సమాజంలో మానవ హృదయం అన్నింటికంటే మోసకరమైనదని, జాగ్రత్తపడి ప్రతిఒక్కరూ దైవచింతనతో పాటు దైవ శక్తిని కలిగి ఉండాలని పట్టణంలోని సీయోను మందిరం పాస్టర్ తిమోతి అన్నారు. వేసవి సెలవులను పురస్కరించుకుని నాలుగో రోజులో భాగంగా సీయోను మందిరంలో విరామ బైబిల్ శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ బాల్యం నుంచే పిల్లల ఆధ్యాత్మికత కలిగి జీవించేలా వారి వారి తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ లోకం అశాశ్వతమైనది కనుక దైవభక్తితో పాటు దైవ జ్ఞానం కూడా కలిగి ఉండాలని సూచించారు. నరుని ఆలోచన చాలా చెడ్డదని పేర్కొన్నారు. ప్రేమ, అనురాగం, ఆప్యాయత కలిగి జీవించాలని సూచించారు. ఈ లోక మానవ జీవితం క్షణికావేశం లాంటిదని, దైవ సన్నిధి శాశ్వతమైనదని సూచించారు. ప్రతిఒక్కరూ మానవ జీవన మనుగడలో భాగంగా ఆధ్యాత్మికత అత రుయత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది వీబీఎస్‌లో పాల్గొన్నారు

# 139 వ మేడే ఉత్సవాలు విజయవంతం: సిఐటియు

**హోళగుంద మే 1,ప్రభాతవార్త**

స్థానిక బస్టాండ్.సమతాగేరి గ్రామాల్లో సిఐటియు నాయకులు రామాంజనేయులు అధ్యక్షతన మే డే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ సీనియర్ నాయకులు వెంకటేష్ కట్టప్ప సీఐటీయూ మండల కార్యదర్శి నాగరాజు చేతుల మీదుగా సిఐటియు జెండాను ఆవిష్కరించడం జరిగింది. మాట్లాడుతూ ముఖ్యంగా 1886 అమెరికా చికాగో నగరం హే మార్కెట్ వద్ద జరిగిన పోరాటంవలనే 8 గంటల పని దినం సాధ్యమైందని తెలిపారు. ఈ పోరాటంలో చనిపోయిన కార్మికులందరికీ ముందుగా నివాళులు అర్పిస్తున్నాము. అంతేకాకుండా తమ రక్తాన్ని చిందించి ఎనిమిది గంటల పని దినం సాధించుకున్న రోజు అని తెలిపారు. ఆలాంటి పోరాట దినం మేడేని కొనియాడారు. ప్రాణాలర్పించి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని ప్రస్తుతం ఉన్న బిజెపి ప్రభుత్వం తుంగులో తొక్కుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రైవేటీకరణను వేగవంతం



చేస్తుందని విమర్శించారు. కార్మికులు ఉద్యోగుల ద్వారా ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికులకు ఉద్యోగులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలిసి ఉద్యోగులకు కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టు ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి రాగానే కాంట్రాక్టు ఉద్యోగులను పట్టించుకోలేదని విమర్శించారు. అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం స్కీం వర్కర్ల వీఆర్ఏ అందరికీ కనీస వేతనాలు లేవని తెలిపారు. అసంఘటితరంగా కార్మికుల పరిస్థితి మరింత దారుణమని తెలిపారు. ఈ మేడే సందర్భంగా కార్మికుల హక్కుల కోసం , మున్సిపల్, రిమ్స్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులు అందరినీ పర్మినెంట్ చేయాలని, జీతం పెంచాలని, మినిమం 26వేల వేతన వేయాలని, రాజీలేని పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీలు గంగన్న నగేష్ నారాయణ వెంకటేష్. ఉలిగయ్య. ఈరన్న. సిద్ధప్ప.తదితరులు పాల్గొన్నారు అనంతరం 139వ మేడే దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన హోళగుంద లో సిపిఐ కాలనీలో జండా కట్ట ఆవరణంలో రంగులతో అలంకరించి కాలనీ వాసు లు అందరూ పండగల జరుపుకున్నారు సిపిఐ జెండా పథకాన్ని మండల కార్యదర్శి బి మారెప్ప ఎగిరివేసి అలాగే బస్టాండ్ కళ్యాణ మంటపకం పక్కన ఉన్నటువంటి సిపిఐ జండా పథకాన్ని ఎగిరివేయడం జరిగింది ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ కార్మికుల కోసం ఎందరో మహానుభావులు ప్రాణాలు త్యాగం చేసి పోరాటాలు చేయడం జరిగిందని ఆయన కొన్ని ఆడారు ఈ రైతు సంఘం మండల కార్యదర్శి కృష్ణయ్య వెంకన్న సిబిఐ నాయకులు యూసుఫ్ హనుమంతు మల్లయ్య మహిళా సంఘం భూలక్ష్మి బసమ్మ జాయిదమ్మ కాజా మున్నిమెహ్రూన్ సేకానికి కౌసర్ భాను తదితరులు పాల్గొన్నారు

## హక్కులసాధన కోసం ఐక్యఉద్యమాలు చేపట్టాలి

**– సిపిఎం మండల కన్వీనర్**



**పగిడ్యాల, మే 1,ప్రభాతవార్త :** కార్మికులు, కర్షకులు తమ హక్కుల సాధన కోసం ఐక్య ఉద్యమాలు చేపట్టాలనీ సిపిఎం మండల కన్వీనర్ పి.పక్కీర్‌సాహెబ్ పిలుపు నిచ్చారు. పగిడ్యాల మండలం నెహ్రూనగర్ 139వ మేడేను గురువారం ఘనంగా నిర్వహించారు. మేడే జెండాను అయన ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886లో అమెరికా చికాగో నగరంలో 12గంటల పనివిధానం నుంచి 8గంటలపని కోసం కార్మికులు అందోళన్న చేస్తున్న నేపథ్యంలో పోలీసు కాల్పులకు 9మంది రక్తపుమడుగులో చనిపోతూ రక్తం మడుగులో చొక్కాను అద్దిఎగుర వేసిన జెండానే ఎర్రజెండాఅన్నారు. కార్మికుల ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వాలు యజమానులకు అనుకూలంగా 44చట్టాలను కాలరాస్తున్నాయన్నారు. కార్మికులకు వ్యతిరేకవిదానాలకు ఐక్య ఉద్యమాలు చేపట్టేటందుకు సిద్ధంకావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రజాసంఘాల నాయకులు ఈశ్వరమ్మ, బీరమ్మ, రామచంద్రుడు, మాభాష, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

**మంత్రాలయం,మే 1,ప్రభాతవార్త:**




నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో మేడే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్,సిఐటియు నాయకులు జయరాజు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.కార్మికుల సమస్యలను పరిష్కరంచడంలో ప్రభుత్వాలు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.అనంతరం సిపిఐ,సిఐటియు జెండాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్‌లు హనుమంతమ్మ,సునీత,కవిత, స్వప్న,జానకమ్మ, మరియమ్మ, నిర్మల,లక్ష్మి,రత్నమ్మ,శైలజ,రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కార్మీకుల హాక్కుల కర్షకుల హాక్కుల సాధనకై పోరాటం




**నందికొట్కూరు,మే 1,ప్రభాతవార్త:**

కార్మీకులు,కర్షకులు,రైతు కూలీల హాక్కు సాధనకై సిపిఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ పోరాటానికి సిద్దమని జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం 139వ మేడే సంధర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి పటేల్ సెంటర్ వద్ద ఎర్రజెండా ఎగురవేశారు. అనంతరం స్తానిక జైకిసాన్ పార్కులో పిక్కిలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తహసిల్దార్ బి.శ్రీనువాసులు, వాల్మీకి బోయ సంఘం రాష్ట వర్కింగ్ ప్రసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర్‌నాయుడు పాల్గొని మేడే గురించి వివరించారు. ఈ సంధర్భంగా లిబరేషన్ పార్టీ నాయకులు జర్నలిస్టులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు కాటెపోవు సోమన్న, బి.రామకృష్ణ, వి.రాజు, వేల్పుల ఏసన్న, మాభాషా తదితరులు పాల్గొన్నారు.

## తుగ్గలి సమీంలో ఆటో బోల్లా ఆరు మందికి తీవ్రగాయాలు

**తుగ్గలి,మే 1,ప్రభాతవార్త:** తుగ్గలి సమీపంలోని ఏఎస్ జూనియర్ కళాశాల ఆటో బోల్తా పడి ఆరు మందికి తీవ్రగాయాలు అయ్యాయి.. గురువారం మండలంలోని రాంపురం కొట్టాలకు చెందిన షేక్ షఫీ, ఎంకే కొట్టాలకు చెందిన కాశీం తమ ఆటోలో గుత్తిలో సాగుకు అవసరమైన విత్తనాలను కొనుగోలు చేసి ఆటోలో తీసుకొని వస్తుండగా హిందూపురం పట్టణానికి చెందిన దాదా పీరా కుటుంబ సభ్యులు ఆరు మంది పత్తికొండకు వెళ్ళేందుకు ఆటో ఎక్కారు. ఆటోను వెనుక నుండి వస్తున్న బైక్ ఢీ కొట్టడంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. వారందని 108లో చికిత్స నిమిత్తం పత్తికొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## విద్యార్థుల చేత కథల పుస్తకాలు చదివించిన గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ

**పగిడ్యాల, మే 1,ప్రభాతవార్త :** పగిడ్యాల గ్రంథాలయంలో వేసవి పునశ్చరణ కార్య క్రమంలో బాగంగా గురువారం గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ విద్యార్థుల చేత కథల పుస్తకాలను చదివించారు. ప్రతిరోజు కూడాను కథల పుస్తకాలను విద్యార్థుల చేత గ్రంథాలయ అధికారిణి చదివిస్తున్నారు. పంచ తంత్ర కథలలోని తెలివైన కాకి అనే కథను విద్యార్థుల చేత చదివించి దాని భావమున వివరించారు. ఇంగ్లీషు గ్రామరును మల్లేశ్వరావు (ఎంఏ ఇంగ్లీషు) టెక్నిక్స్‌ను బోధించారు. అందులో భాగంగా టెన్‌సెస్ (కాలములు) అనే టాపిక్ ను విద్యార్థులకు వివరించారు. క్యారమ్స్, చెస్, స్కిప్పింగ్ ఆటలు విద్యార్థులు ఆడుకున్నారు. విద్యార్థులకు గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ చాక్‌లెట్స్ అందజేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 139వ మేడే వేడుకలు

**– పట్టణ పురవీధుల్లో ర్యాలీ,పలుచోట్ల జెండా ఆవిష్కరణలు..**




**వెల్దుర్తి,మే1,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలో సిఐటియు,ఏఐటియుసి కార్యాలయంలో 139వ మేడేను పురస్కరించుకొని గురువారం కార్మికులు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.సిఐటియు కార్యాలయంలో గ్రామపెద్దలు మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు.అనంతరం మండల అధ్యక్షులు రాజు, ఉపాధ్యక్షులు మారెన్న,చిన్నయేసు,రాముడుల ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పట్టుకొని దప్పుల మోతతో ర్యాలీ చేశారు.బజారి హమాలీ యూనియన్ కార్యాలయంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు,రామళ్లకోట ఓటర్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్‌లు పతాక ఆవిష్కరణ చేశారు.కార్మికుల ప్రాణత్యాగాలతో సాధించుకున్నటువంటి భారతదేశంలో 44 రకాల హక్కులను ఈరోజు భారతప్రధాని నరేంద్రమోడి ప్రుత్వం నాలుగు లేబర్‌కోడ్స్‌గా మార్చడంతో కార్మికుల హక్కులన్నీ కాల రాయబడ్డాయన్నారు.ఈనెల 20వతేదిన జరిగే సమ్మెను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు రాజు,ఉపాధ్యక్షులు మారెన్న,చిన్నయేసు,మండల నాయకులు రాముడు,వెంకటరాముడు,శీను,బజారి,బజారు హమాలీ యూనియన్,కెవిపిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

--ఏఐటియుసి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు

వెల్దుర్తి ఏఐటియుసి కార్యాలయం నుంచి కార్మికులు ర్యాలీగా బయలుదేరి వివిధ స్థూపాల వద్ద కార్మిక సంఘాల నాయకులు జెండాలను ఆవిష్కరించారు.ఏఐటియుసి సీనియర్ నాయకులు హరిప్రసాద్,ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ,జిల్లా నాయకులు నాగమద్దయ్య,జయన్నఆచారి,యేసుతో పాటు ఏఐటియుసి అనుబంధ సంఘాల నాయకులు జెండాలను ఆవిష్కరించి గురువారం 139వ మేడే వేడుకలను కేక్ కట్‌చేసి జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గిరి,ఈదమ్మ,హెబ్సి బా,కోకిల నాగరాజు,అనిల్,చిన్నమాదులు, రామాంజనేయులు,కేశాలు,సుధాకర్,రాము,మగ్‌బుల్,రాఘవేంద్ర,కరుణాకర్ ఏఐటియుసి అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కుల్ని కాపాడుకుందాం

**కొత్తపల్లె, మే 1, ప్రభాతవార్తః**



కార్మికుల యొక్క శ్రమను పెట్టుబడిదారులకు దోచిపెట్టడానికి తీసుకు వచ్చిన లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించి కార్మికుల హక్కులను కాపాడుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి ఎన్ స్వాములు సిఐటియు నాయకులు శేఖర్ అంగన్‌వాడీ వర్కర్స్ అండే హెల్పర్స్ యూనియన్ నాయకురాలు హరిత, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దినేష్ అన్నారు. గురువారం కొత్తపల్లె మండల కేంద్రంలో సిఐటియు జెండాను సిపిఎం మండల కార్యదర్శి ఎన్ స్వాములు సింగరాజు పల్లి గ్రామంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్త్ యూనియన్ అధ్వర్యంలో సిఐటియు జెండా పి శేఖర్ శివపురం గ్రామంలో సిపిఎం పార్టీ జెండాను పి సత్యరాజు అవిష్కరించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ 1886లో చికాగో నగరంలో 8 గంటల పనికొరకు జరిగిన పోరాటంలో అనేక మంది కార్మికులు ప్రాణాలు అర్పించారు. ఈపోరాట స్ఫూర్తితో ప్రపంచంలోని అనేక దేశాల్లో కార్మికులు ఉవ్వెత్తున ఉద్యమించి 8 గంటల పనివిధానం సాధించుకున్నారు. మనదేశంలో కార్మిక వర్గం చేసిన పోరాటాల ఫలితంగా కార్మికులు సాధించిన హక్కులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని కార్మికుల సంఘం పెట్టుకోవడానికి వీలులేకుండా 8 గంటల పనివిధానానికి తూట్లు పోడుస్తుంది. కార్మికుల శ్రమను పెట్టుబడిదారులకు దోచిపెట్టడానికి 44వ కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్‌లుగా తీసుకువచ్చింది. వ్యవసాయ కూలీలకు కనీస వేతన చట్టం అమలు కావడం లేదు. ధరలు విఫరీతంగా పెరిగిపోయి ప్రజల ఆదాయాలు తగ్గిపోయి ప్రజల జీవితం అస్తవ్యస్తంగా తయారవుతుంది ఇలాంటి తరుణంలో నాలుగు లేబర్ కోడ్‌లు రద్దుచేయాలని కనీస వేతనాల చట్టం అమలు చేయాలని రైతులకు కనీస మద్దతు చట్టం అమలు చేయాలని కార్మికులు, కర్షకులు మే డే స్ఫూర్తితో ఐక్యంగా ఉద్యమించేందుకు సిద్ధం కావాలన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం దాసు దేవకుమార్, జి దాసు, అంగన్‌వాడీ వర్కర్లు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 8 గంటల పనిని కొనసాగించాలి

**– నాలుగు లేబర్ కోర్టులు రద్దుచేయాలి –ఘనంగా కార్మిక దినోత్సవం**



**వెలుగోడు, మే 1, ప్రభాతవార్తః** కార్మికుల పనిని 8 గంటలలాగే కొనసాగించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్‌కోర్టులను రద్దుచేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు యేసురత్నం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మే డే 139వ దినోత్సవం వెలుగోడు పట్టణంలోని 9 సెంటర్‌లలో జెండావిష్కరణ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసురత్నం, గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, సిపిఎం పార్టీ వెలుగోడు శాఖ కార్యదర్శి మహమ్మద్ రఫీ, సిఐటియు మండల అధ్యక్షులు వి నాగమోహన్ పాల్గొని జెండావిష్కరణ చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ 8 గంటల పనికై పోరాడి అమరులైన వారి స్ఫూర్తిని కొనసాగించడానికి దీక్ష దినంగా నిర్వహించుకునే మే డే కి ఈదఫా ప్రత్యేకత ఉంది. ఈదేశంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోర్టులు తీసుకువచ్చారు. కార్మిక వర్గం మే డే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోర్టుల రద్దుకు పోరాటం చేస్తామన్నారు. దేశంలో రోజు రోజుకు నిరుద్యోగం పెరుగుతున్న కొత్త పరిశ్రమలు తీసుకురావడం గానీ, కొత్తగా ఉద్యోగాలు సృష్టించి నిరుద్యోగ సమస్యను పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవడం లేదన్నారు. కార్పొరేట్ శక్తులకు కోట్లాది రూపాయలు రాయితీ ఇస్తు వారి సంక్షేమం కోసం పాలకులు పనిచేస్తున్నారు. ఈకార్యక్రమంలో వెలుగోడు మండల సిఐటియు నాయకుల వెంకటయ్య, కిశోర్, ఎర్ర బాష, ఆటోవర్కర్స్ యూనియన్ నాయకులు వలి, జాకీర్, చెన్నయ్య, సుబ్రమణ్యం, గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ నాయకులు జాన్, రైస్ కార్మికులు మనోహర్, విజయుడు, పాల్గొన్నారు.

## విష్ణు హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**వెలుగోడు, మే 1, ప్రభాతవార్తః**



శ్రీమతి రోకియాబీ ఉరుసు సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అదేశాలతో వెలుగోడు ఉస్మానియా ముస్లీం అంజుమన్ కమిటీ సహకారంతో నంద్యాల పట్టణ విష్ణు హాస్పిటల్స్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు.ఈ వైద్యశిబిరాన్ని విష్ణు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ అర్థోపెడిక్ డా.వికాస్, కంటి వైద్యనిపుణులు డా.కృష్ణ సాహితీలు వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈవైద్యశిబిరం నేటి నుంచి 3వ తేది వరకుకొనసాగుతుందన్నారు. ఈవైద్యశిబిరంలో దగ్గు, జలుబు, జ్వరం, వాంతులు, వీరేచనాలకు చికిత్స అందించబడును. పట్టణ ప్రజలు రోకియాబీ దర్గా సందర్బంగా విచ్చేసిన వ్యాపారస్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. వైద్యశిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి నాయకులు జాకీర్ ఉశేన్, ఖలీల్, సయ్యద్ మోమిన్, రసూల్, జబివుల్లా, షఫీ, రఫీ, పీర్ బాషా, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఘనంగా బొమ్మనశివశంకర్‌రెడ్డి జయంతి వేడుకలు

**– గ్రామపంచాయతీ కార్మికులకు సన్మానం,నిత్యావసరవస్తువులు పంపిణీ..**

**– కీర్తిశేషులు బొమ్మనశివశంకర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన మండల తెదేపా నాయకులు..**



**వెల్దుర్తి,మే1,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని బొమ్మనశివశంకర్‌రెడ్డి స్వగృహంలో గురువారం ఆయన తనయుడు మండల తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బొమ్మన శివశంకర్‌రెడ్డి జయంతి వేడుకలను మండల తెదేపా నాయకులు,కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు.ముందుగా కీర్తిశేషులు బొమ్మన శివశంకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం పెద్దాయన 71వ పుట్టినరోజు కేక్‌ను రమాకాంత్‌రెడ్డి కట్‌చేసి నాయకులకు,కార్యకర్తలకు,గ్రామపంచాయతీ కార్మికులకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా మండల తెదేపా నాయకులు యల్.నగరం విజయమోహన్‌రెడ్డితో పలువురు నాయకులు మాట్లాడుతూ బొమ్మన శివశంకర్‌రెడ్డి సింగిల్‌విండో సొసైటీ ప్రెసిడెంట్‌గా చాలా సంవత్సరాలు ఏకగ్రీవంగా ఎన్నికకాబడి రైతులకు సేవలు అందించారన్నారు.శివశంకర్‌రెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లో కోట్ల,కెఇ కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలిచి తనదైన ముద్ర వేసుకున్నారు.మాజీ డిప్యూటీ సిఎం కెఇ క్రిష్ణమూర్తి,మాజీ కేంద్రమంత్రి,డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి,పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు,కీర్తిశేషులు బిజ్జం సత్యంరెడ్డి,మాజీ ఎమ్మెల్యే బిజ్జం పార్థసారథిరెడ్డి,నంద్యాల పార్లమెంట్ సభ్యులైన కీర్తిశేషులు భూమా నాగిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డితో అన్యోన్యంగా ఉండేవారు.వారితో వెల్దుర్తి మండలానికి కావలసిన నిధులను మంజూరు చేయించి అభివృద్ధిపనులకు కృషి చేశారు.జిల్లాతెదేపా నాయకునిగా ఉండి పార్టీకి విశిష్టసేవలు అందించారు.ఆయన జయంతిని పురస్కరించుకొని బొమ్మన రమాకాంత్‌రెడ్డి గ్రామపంచాయతీ కార్మికులకు శాలువలతో సన్మానం చేసి నిత్యావసరవస్తువులు అందించారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,నాయకులు యల్.నగరం విజయమోహన్‌రెడ్డి,గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు,పుల్లగుమ్మి వెంకటేశ్వరరెడ్డి, రామ క్రిష్ణఆచారి, రామస్వామి,రామచంద్రనాయుడు,మెకానిక్ నారాయణగౌడ్,సూదేపల్లి రామచంద్రుడు,మండల తెలుగుయువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్,బజారు,తోక సుధాకర్,మోష,బాబురావు, రాంబాబు, సూరి,రాజశేఖర్,రాఘవేంద్రగౌడ,నరేష్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లార్తి దర్గాలో ప్రత్యేక ఫాతెహాలు

**హోళగుంద మే 1,ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో వెలిసిన హాజరత్ షేక్షావలి,షాషావలి దర్గాలను గురువారం సందర్భంగా భక్తులు హాజరత్ శక్షావలి శేషావలి భక్తి శ్రద్ధ దర్శించుకుని ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించుకున్నారు దర్గాలో మొక్కులు చెల్లించుకోవడానికి జిల్లా నుంచే కాకుండా కర్ణాటక, తెలంగాణ తదితర దూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు..దర్గా నిర్వాహకుడు షాపీర్ ఖాన్ దర్గాకు వచ్చే భక్తుల కోసం అన్నదానం ఏర్పాటు చేశారు. శిక్షావలి శేషావలి దర్గాలకు హిందూ ముస్లింస్ చేరుకుని ప్రత్యేక ఫాతేహాలు తమ తమ మొక్కుబడులు చెల్లించుకుంటారని అనాదికాలం నుండి అందరు కలిసికట్టుగా ఇలాగే జరుగుతు వస్తుందనిదర్గా నిర్వాహకులు షాపిర్ ఖాన్ అన్నారు

## వృద్ధులకు ఎంతో ఆసరా



**ఆదోని రూరల్ మే 1 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వృద్ధులకు వికలాంగులకు పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఆసరాని టిడిపి నాయకులు బెలగల్ మహాదేవ గుమ్మల రాజేంద్ర అన్నారు గురువారం ఆదోని మండల పరిధిలోని కపటి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ ఆదేశాల మేరకు పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బి.జగదీష్ పాల్గొనడం జరిగింది. మరియు సచివాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పారిశుద్ద్యకార్మికులకు ఘనసన్మానం

**– కార్మికుల సేవలు అభినందనీయం –ఆలూరు సర్పంచ్ అరుణదేవి**



**ఆలూరు రూరల్, మే 1, ప్రభాతవార్త**

పారిశుద్ధ్యసేవలు అభినందనీయమని ఆలూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ నగరూరు అరుణదేవి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్‌లు కొనియాడారు. గురువారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్మికుల దినోత్సవమును పురస్కరించుకుని పారిశుద్ధ్యకార్మికులను శాలువ పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నిత్యం పట్టణాన్ని శుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్యకార్మికుల సేవలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఇఓ ప్రభాకర్‌రావ్, మేస్త్రీ లక్ష్మన్న, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి బయలుదేరిన తెలుగు తమ్ముళ్లు



**కౌతాళం, మే01, ప్రభాతవార్త;** మంత్రాలయం ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి సహకారంతో సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య ఆధ్వర్యంలో మంత్రాలయం నియోజకవర్గం నుంచి టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు బస్సుల్లో తరలివెళ్లారు. గురువారం కౌతాళం మండలం నుంచి పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. శుక్రవారం ప్రధానమంత్రి మోదీ పర్యటన అమరావతిలో ఉండడంతో మోదీ పర్యటన విజయవంతానికై తరలివెళ్తున్నట్లు వారు తెలిపారు. సీనియర్ నాయకులు రామలింగ, కురువ వీరేష్, రాజానంద్, ముక్కన్న, మారెప్ప, నీలకంఠరెడ్డి, గిరి, కాకం రామాంజనేయులు, అమ్ముమలి, తాయన్న, బద్రి, నబి, కృష్ణకాంత్ తదితరులు తరలివెళ్లారు.

## రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ తప్పనిసరి

**–ఆలూరు సబ్‌రిజిష్టర్ మల్లికార్జున**



**ఆలూరు రూరల్, మే 1, ప్రభాతవార్త :** జుప్రభుత్వ నిబంధనలమేరకు భూములు, ఇల్లు రిజిస్ట్రేషన్ల కోసం స్లాట్స్ బుకింగ్ తప్పక చేసుకోవాలని ఆలూరు సబ్ రిజిష్టార్ మల్లికార్జున తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ విధానం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అనుకూలమైన సమయం, తేదీని వారు నిర్ణయించుకుని ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకుని సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ మార్పును ప్రజలు గమనించాలన్నారు. ఇక గంటల తరబడి రిజిస్ట్రేషన్ల కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.

## ఉచిత ఓపికి విశేష స్పందన

**ఎమ్మిగనూరు రూరల్ మే 1 ప్రభాతవార్త :**



ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీ వెంకటేశ్వర కంటి హాస్పిటల్ నందు ఉచిత ఓపికి విశేష స్పందన లభించిందని దాదాపు 250 మంది ఉచిత ఓపిని సద్వినియోగం చేసుకున్నారని డాక్టర్ అడిమి నాగ వంశీకృష్ణ తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా తండ్రి కీర్తిశేషులు ఆడిమి వెంకటేశ్వర్లు గారి జయంతి సందర్భంగా ప్రజలకు ఉచితంగా ఓపి అవకాశం కల్పించామని ఆయన అన్నారు.పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం పక్కన ఉన్న శ్రీ వెంకటేశ్వర కంటి వైద్యశాల కు ఎమ్మిగనూరు మండల ,పట్టణ ప్రజలు ఉదయం 8 గంటల నుంచి ఓపి కార్యక్రమం నిర్వహించగా దాదాపు 250 మంది ఉచిత ఓపి సద్వినియోగం చేసుకున్నారు. అదేవిధంగా తక్కువ ధరలలో లేజర్ ఆపరేషన్లు చేయించుకునేందుకు దాదాపు 80 మంది కంటి ఆపరేషన్ కొరకు బుకింగ్ చేసుకున్నారు.కంటి చూపు సమస్యలతో బాధ పడుతున్న వారికి ఇది ఒక గొప్ప అవకాశం అని శ్రీ వెంకటేశ్వర కంటి హాస్పిటల్ డాక్టర్ ఎ. నాగ వంశీ కృష్ణ తెలియజేశారు. మా హాస్పిటల్ ప్రత్యేకత సూది లేకుండ కుట్టు లేకుండ అమెరికన్ లేజర్ మెషిన్ థో ఆపరేషన్ చేసి గంటకే డిశ్చార్జ్ చేయగలము అని డాక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ .శ్రీనివాసులు, నర్సు లు,ప్రజలు పాల్గొన్నారు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
REGIONAL OFFICE, 17-11, Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017 (TG) PH: 040 -27731152, 27730635
E-Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Green Gram IPM 2-14, Paddy BPT 5204 & RNR 15048 and Black Gram PU 31, VBN 8 & T-9 Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from website **https://indiaseeds.enivida.com from 02.05.2025, 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website **www.indiaseeds.com.** Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is **26.05.2025 till 14.00 hrs.** and the date of opening technical bid is **26.05.2025 at 14.30 hrs.** If opening date happens to be holiday, the tender will be opened on next working day.
If any changes will be placed only on NSC web-site.

Regional Manager
National Seeds Corporation
Secunderabad

No.1(23)/Mktg/NSC-HYD/2025-26/
Date: 01.05.2025

# గ్రామ సర్వేయర్‌పై.. పంచాయతీ కార్యదర్శి వివక్ష

## - సర్వే చేయలేదనే నెపంతో వేతనాలు నిలిపివేత
## - మూడు నెలల వేతనం పెండింగ్




**మంత్రాలయం,మే 1,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలో ఆ పంచాయతీ కార్యదర్శి రూటేవేరు.గ్రామాల ప్రజలు ఏదైనా పనినిమిత్తం కార్యదర్శికి ఫోన్‌చేస్తే రిసీవ్ చేయరు.విధులకు సరిగారారు. ప్రజలకు అందుబాటులో ఉండరు.ఆయన ఫోన్ చేసినప్పుడు మాత్రమే మనం మాట్లాడాలి.లేకపోతే అదికూడా లేదు. ఇదంతా చాలదన్నట్లు ఆయన విధులు నిర్వహించే సచివాలయంలో గ్రామ సర్వేయర్‌కు గతమూడు నెలలుగా వేతనాలు మంజూరు చేయకుండా వేధిస్తున్నట్లు తెలిసింది.ఫిబ్రవరి,మార్చి,ఏప్రిల్ నెలలకు ఏతనాలు మంజూరు చేయలేదని సమాచారం. ఆ కార్యదర్శే సుంకేశ్వరి గ్రామ కార్యదర్శి దశరథ్.ఆయన మండల పరిధిలోని వగరూరు గ్రామానికి రెగ్యులర్ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ సుంకేశ్వరి గ్రామానికి ఇంఛార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. అయితే గ్రామ సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న తిమ్మేష్‌కు పి-4 సర్వే చేయలేదనే నెపంతో మూడు నెలల వేతనం మంజూరు చేయకుండా నిలిపివేశారు.ఆ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరికీ వేతనాలు మంజూరు చేసిన పంచాయతీ కార్యదర్శి సర్వేయర్‌కు మాత్రం కావాలనే వివక్షతో వేతనాలు మంజూరు చేయలేదని తెలిసింది.సర్వేయర్‌లకు ప్రభుత్వం రీ-సర్వే పనులు అప్పగించడంలో ఉన్నతాధికారులు పి-4 సర్వేనుండి సర్వేయర్‌లకు మినహాయింపు ఇచ్చింది. ఇందులో భాగంగానే పనిఒత్తిడి కారణంగా సర్వేయర్ పి-4 సర్వే చేయలేదని సమాచారం.ఈ విషయంపై గ్రామ కార్యదర్శికి ప్రభాతవార్త వివరణ కోరడానికి ఫోన్‌లో ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

# అమరావతి అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలి

## : అమరావతి పునర్నిర్మానం కోసం150 మంది ఆదోని నుండి బయలుదేరారు



**ఆదోని మే 1 ప్రభాతవార్త :** ఆదోని నియోజకవర్గం నుండి నేడు అమరావతి లో జరిగే భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ సభ విజయవంతం అవ్వాలని అమరావతి అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగ్య స్వాములు కావాలని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్ కొంక మీనాక్షి నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆదోని నియోజకవర్గం ఆధ్వర్యంలో జరిగిన తెలుగుదేశం పార్టీకి సంబంధించిన మండల మరియు పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు రెండు బస్సులు మరియు కార్లలో 150 మంది అమరావతి పునర్నిర్మాణ సభకు బయలుదేరడం జరిగింది ఎమ్మార్వో శివ రాముడు మరియు యువ నాయకులు భూపాల్ చౌదరి మరియు కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి జెండా ఊపి బస్సులను అమరావతికి అమరావతికి పంపించడం ఈ కార్యక్రమంలో ఐటీడీపీ, అధికార ప్రతినిధి. మధిర వీరేష్ వాల్మీకి వెంకటేష్ మరియు ఆర్ షణ్ముఖ,ఐ టిడిపి నాయకురాలు అంజలి, 11వ బూత్ కన్వీనర్ బల్లెకల్లు రామదాసు,దొడ్డనకేరి వీరేంద్ర, నారాయణ, బాలాజీ,శంకర్, నాగరాజ్ నాయకులు కార్యకర్తలు రాజధాని అమరావతికి బయలుదేరడం జరిగింది

# కోడుమూరులో సంబరాలు జరుపుకున్న టిఎన్‌టియుసి

## - మేడే వేడుకలకు కదిలొచ్చిన టీడీపీ శ్రేణులు



**కోడుమూరు,మే 1 , ప్రభాతవార్త ః** ప్రపంచ మేడే దినోత్సవ వేడుకలను గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ అయిన ట్రేడ్‌యూనియన్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక కొత్తబస్టాండు దగ్గర ఏర్పాటు చేసిన ట్రేడ్ యూనియన్ కార్యాలయం దగ్గర కోడుమూరు నియోజకవర్గ టిఎన్‌టియుసి అధ్యక్షులు బి.గోపాల్ నాయుడు పసుపు జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావించాకే కార్మిక సంక్షేమానికి బాటలు వేసిందని గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా కార్మిక సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను అమలులోకి తెచ్చిందన్నారు. కార్మిక రంగాలను,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటు పడే ప్రభుత్వం ఒక్క కూటమి ప్రభుత్వమేనన్నారు. స్థానిక టియన్‌టియుసి,టీడీపీ శ్రేణులు ఇ.బడేసాగౌడ్,భాస్కర్,బ్రీటీష్ రాముడు, బలరామ్, బి.ఎల్లప్పనాయుడు, ఎరుకలి రాముడు, ఇ.రవిగౌడ్, మోడల్ స్కూల్ చైర్మన్ మధు,కురువ రాముడు,క్రిష్ణాపురం శంకర్‌రెడ్డి, కౌలుట్ల,వర్కూరు క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పాదయాత్ర..: లబ్బి



**మిడుతూరు మే 1 ప్రభాతవార్త:** స్థానిక యువత నిరుద్యోగ సమస్య తీరడానికి, రైతుల పొలాలు సాగునీరు అందించేందుకు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ఏకతాటిపై రావాలని, మీ అందరి బాగు కోసం అవసరమైతే స్థానికంగా పాదయాత్ర చేయడానికి సిద్ధపడతానని మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి అన్నారు. మండల కేంద్రమైన మిడుతూరు లోని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తువ్వ చిన్న మల్లారెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లబ్ది మాట్లాడుతూ గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పైపాలెం, కడుమూరు, మాసాపేట, నాగలూటి గ్రామాల పరిధిలో నాలుగు వేల ఎకరాలు ఏపీఐఐసీ కింద సర్వే చేయడం జరిగింది. అయితే ఇప్పుడు ఆ పొలంలో దాదాపు 1200 ఎకరాలను సోలార్ కంపెనీకి కేటాయించారు. కానీ స్థానిక నిరుద్యోగ యువతకు ఎంత లబ్ధి చేస్తామనే విషయం ఇంతవరకు రాతపూర్వకంగా ప్రకటించలేదు. అంతేకాకుండా విలువైన పొలాలు సోలార్ కాకుండా నిరుద్యోగ యువతకు కేటాయిస్తే వారికి జీవన భృతి చేయడమే కాకుండా ఆర్థికంగా బలోపేతం అవుతారు. అంతేకాకుండా ఆ ప్రాంతంలో 500 ఎకరాల్లో సాగు నీరు నిల్వ చేస్తే దాదాపు 50 వేల ఎకరాల వరకు ఆరు తడి పంటలు పండించుకునేందుకు అవకాశం ఉంటుంది. దీనిపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలని అన్నారు. ముఖ్యంగా ఏదైనా స్థానికులకు ఉపయోగ పడే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉండాలని లేదంటే ప్రజా వ్యతిరేక విధానాలు ఉద్యమ రూపంలో బహిర్గతమవుతాయని లబ్బి హెచ్చరించారు. పార్టీలకతీతంగా ప్రజలు ఏకమై ఒక ఉద్యమంలా ముందుకు కదిలి సోలార్ పక్కన ఉన్న మిగులు భూమిని ప్రజలకు పంచేలా చర్యలు తీసుకునేలా ముందుకు కదలాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తువ్వ చిన్న మల్లారెడ్డి, మండల వైకాపా కన్వీనర్ తువ్వా లోకేశ్వర్ రెడ్డి, పొన్నూరు నాగిరెడ్డి, రాముడు, రామ మోహన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుపై జాగ్రత్తలు తప్పనిసరి..

## జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు

**ఎమ్మిగనూరు క్రైం, మే 01 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ పనులు, మట్టి పనులు చేసే కూలీలు, ఇటుక బట్టీలలో పనిచేసే వారు పాముకాటుకు గురి కాకుండా ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు తెలిపారు. గురువారం మండల పరిధిలోని దైవందిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పార్లపల్లి గ్రామంలో జరుగుతున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని జిల్లా నోడల్ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసంధర్భంగా గ్రామీణ ప్రాంతాల కూలీలకు పాము కాటుపై అవగాహన కల్పించారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ పాముకాటుకు గురైన వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని, పాముకాటు విరుగుడు యాంటీ స్నేక్ వ్యాక్సిన్ అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉందని తెలిపారు. నాటు వైద్యం, మం త్రసానుల వద్దకు పోయి ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దన్నారు. పసర, ఆకు, అలమ వంటి వాటిని ఆశ్రయిస్తే ప్రమాదం తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ అపర్ణ సాగర్, ఆరోగ్య కార్యకర్తలు సునీత, లక్ష్మణ్, ఆశా కార్యకర్తలు, ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.



# టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఘనంగా మే డే



**కర్నూలు హాస్పిటల్, మే 1, ప్రభాతవార్తః** మే కార్యక్రమాన్ని టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో కర్నూలు నగరంలో ఘనంగా నిర్వహించడం జరగింది. ఈకార్యక్రమానికి టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు వై నరసింహులు అధ్యక్షత నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం ఆశోక్ కుమార్ కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర తెలుగుదేశం నాయకులు డా.సి ఆరుణకుమారి, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి హాజరయి ప్రభుత్వ ముద్రణాలయం టిఎన్‌టియుసి జెండా అవిష్కరణ టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అశోక్ కుమార్, ఎలక్ట్రిసిటి, తెలుగునాడు, విద్యుత్ కారి ్మక సంఘం జెండావిష్కరణ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తెలుగునాడు కార్మిక పరిషత్, ఏపీఎస్ఆర్‌టిసి జెండావిష్కరణ డా.సి అరుణకుమారి, భారత్ గ్యాస్ తెలుగునాడు కార్మికుల సంఘాల జెండాను గౌరు వెంకటరెడ్డి అవిస్కరించడం జరిగింది. అనంతరం భారత్ గ్యాస వర్కర్స్ అధ్వర ్యంలో జరిగిన బహిరంగ సభకు యూనియన్ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ అధ్యక్షత వహించగా ఈసభను ఉద్దేశించి టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అశోక్‌కుమార్ టిడిపి సీనియర్ నాయకులు గౌరు వెంటకరెడ్డి, సి అరుణకుమారి మాట్లాడుతూ మే డే కార్మికుల పండుగ దినమని తమ హక్కుల కొరకు పోరాటం సలిపి సాధించిన 8 గంటల పనిదినమని

# ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు



**కర్నూలు హాస్పిటల్, మే 1, ప్రభాతవార్తః** ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు నిర్వహించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు 139వ మే డే వేడుకలకు డిప్యూటి కలెక్టర్ పి సింధు సుబ్రమణ్యం ముఖ్య అతిథిగా హాజరయి జెండావిష్కరణ చేసి వైద్య ఉద్యోగులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. వైద్యరంగంలో పనిచేయు వైద్య ఉదో ్యగులు ఎమర్జెన్సీ సమయంలో పనిగంటల మించి కూడ పనిచేయాల్సివసో ్తంది మీరు మీ హక్కులతో పాటు మీ బాధ్యతలను కూడ సక్రమంగా నేరవేర్చినా మీకు ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే నేను పరిష్కరించగలనని తెలిపారు. ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మునప్ప మాట్లాడుతూ ఎంతో మంది ప్రాణత్యాగం చేసి సాధించిన ఈ హక్కులు కాపాడుకుంటు ఐక్యంగా ఉండి సమిష్టి కృషిచేసి మెరుగైన వైద్య ఉద్యోగులకు అంతర్జాతీయకార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ శాఖ అధ ్యక్షులు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలు నాయక్ మాట్లాడుతూ ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ గత 73 సంవత ్సరాలుగా వైద్య ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ అధికారులకు ఉద్యోగుల మధ్య వారిధిగా ఉండి సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు చేసి సాధించిన మూడ షిఫ్ట్‌ల పనిగంటల విధానాలు 35 రోజుల లీవ్‌లు, వీక్లి ఆఫ్ సాధారణ సెలవులు, పిఆర్సీలో అసమానతలు తొలగించడం, నాల్గవతరగతి ఉద్యోగుల పదోన్నతులు నాన్ మెడికల్ అసిసె ్టంట్ పదోన్నతులు, బయో కెమిస్ట్రి, డైటిషియన్, జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, ఎంఎన్‌ఓ, ఎఫ్ఎన్‌ఓ, హెడ్ నర్సు, నర్సి ంగ్ సూపరింటెండెంట్, ఫార్మసీ అఫీసర్, సీనియర్ ఫార్మసీ అఫీసర్ ఇలా అనేక పదోన్నతులు సాధించడం జరిగింది. పిఆర్సీ కాలపరిమితి అయి రెండు సంవత ్సరాలు అయింది. వెంటనే కమిటీనీ ప్రకటించి 36 శాతం తాత్కాలి భృతి చెల్లించాలి, పెండింగ్‌లో ఉన్న డిఏలు చెల్లించాలి, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి, కాంట్రాక్టు ఉద్యోగులకు వందశాతం వేతనం చెల్లించాలి, అవుట్‌సోర్సి ంగ్‌లో పనిచేస్తున్న పారా మెడికల్‌సిబ్బందిని కాంట్రాక్టు విధానంలోకి మార్చాలి. అప్కాస్ వ్యవస్థను కొనసాగించాలి, కనీస వేతనం రూ,36 వేలు చెల్ ్లించాలి. ల్యాబ్ సూపర్‌వైజర్, ల్యాబ్ టెక్నిషియన్ గ్రేడ్-1 చీఫ్ రేడియోగ్రాఫర్, చీఫ్ అఫ్తాలిమికా అఫీసర్, సీనియర్ అఫ్తాలిమిక్ అఫీసర్ పోస్టులు మంజూరు చేయాలి. ఈసమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి ్స ఉందని కోరారు. ఈకార్య క్రమంలో సెక్రెటరీ ఖాజామోద్దిన్, ట్రెజరర్ సురేష్, సర్జెంట్ ఉరుకుందయ్య, హెల్త్ ఇన్‌స్పెక్టర్ గోవిందు, హరిచంద్రనాయుడు, శశిరెడ్డి, రమేష్, సుందర్‌రాజు, ఆదినారాయణ, సుశీలమ్మ, సుగుణమ్మ, భాగ్యమ్మ, జయలక్ష్మి, మంగమ్మ, గీతాకళ్యాణి, సావిత్రి, పరుశురాముడు, రేణుక, బాలన్న, ఫరిద్‌బాషా, సంజీవ, శివన్న, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# జొన్న రైతుల సమస్యలు.. పరిష్కరిస్తాం

## - సోమవారం నుంచి గోస్పాడు, పాణ్యం, గడివేముల రైతులు జొన్నలు తీసుకురండి
## - సెంట్రల్‌వేర్‌హౌస్ గోడౌన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎపి మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి



**నంద్యాల, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలను దృష్టిలో పెట్టుకుని జొన్నలకు మద్దతు ధర కలి ్పంచడంతో రైతులకు ఎదురవుతున్న సమస్యలు పరిష్కరిస్తామని ఎపి మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. రైల్వేస్టేషన్ సమీపంలోని సెంట్రల్‌వేర్‌హౌస్ గోడౌన్‌ను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులు పలు సమస్యలు ఆయన దృష్టికి తెచ్చారు. మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి సెంట్రల్ వేర్‌హౌస్ గోడౌన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు అధికారులు ఎవరు లేకపోవడం విశేషం. మేడే రోజున హమాలీలు వచ్చినా అధికారులు లేకపోవడం గమనార్హం. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకుని జొన్నలకు మద్దతు ధర ప్రకటిందని అన్నారు. నంద్యాల పార్లమెంటు పరిధిలోని నంద్యాల, గోస్పాడు, పాణ్యం, గడివేముల తదితర ప్రాంతాలకు చెందిన రైతులు పెద్దసంఖ్యలో ట్రాక్టర్లు, లారీలతో జొన్నలు తీసుకుని వస్తున్నార న్నారు. అధికసంఖ్యలో రైతులు రావడంతో హమాలీల కొరత ఏర్పడిందని అన్నారు. సంబంధిత కాంట్రాక్టరు హమాలీలను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటుచేయకపో వడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. హమాలీలు రైతులను దృష్టిలో ఉంచుకుని మేడే రోజు సైతం పనులు చేస్తున్నారన్నారు. సివిల్ సప్లయి అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులకు వాహనాల బాడుగలు అధికమవుతున్నాయని పేర్కొన్నారు. పాణ్యం, గోస్పాడు, గడివేముల ప్రాంత రైతులు జొన్నలు సోమవారం నుంచి తీసుకురావాలని కోరారు. ఈ మూడురోజుల్లో హమాలీలను ఎక్కువసంఖ్యలో ఏర్పాటుచేసేందుకు కృషిచేస్తామన్నారు. రైతులు ఇందుకు సహకరించాలని కోరారు. రైతులకు కనీసం మంచి నీటి సౌకర్యం అయినా కల్పించాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. సెంట్రల్ వేర్‌హౌస్ గోడౌన్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఆయన దృష్టికి తెచ్చారు. అనంతరం హమాలీ నాయకులతో సమస్య గురించి అడిగితే మా సమస్యలు చెప్పుకోలే నని పరిస్థితి ఉందని చెప్పడం విశేషం. అనంతరం జాయింటు కలెక్టర్ దృష్టికి రైతులు సమస్యలను తీసుకువెళ్లారు. ఆయన వెంట పలుగ్రామాలకు చెందిన రైతులు ఉన్నారు.

# పల్లె నిద్ర తోనే.. గ్రామీణ ప్రాంతాలలో శాంతి భద్రతలు : ఆత్మకూరు అర్బన్ సీఐ

## : రాజకీయ కక్షలు లేకుండా గ్రామంలో ప్రశాంతంగా ఉండండి



**ఆత్మకూరు మే 1 ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతాలలో రాజకీయ కక్షలు లేకుండా ప్రశాంతమైన వాతావరణం లో ప్రజలు ఉండాలని ఆత్మకూరు అర్బన్ సీఐ రాము పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని సిద్ధపల్లి గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు ముందుగా గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి రౌడీ షీటర్ల కు అవగాహన కల్పించారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో సిఐ రాము మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ ఆదేశాలతో గ్రామాలలో రాజకీయ కక్ష సాధింపులతో వివాదా స్పదమైన విషయాలు తలెత్తకుండా శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ఏదైనా సమస్యలు వస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు ముఖ్యంగా గ్రామంలో అందరూ కలిసికట్టుగా ఉండి గ్రామ అభివృద్ధి కోసం ముందుండాలని గుర్తు చేశారు రాజకీయాలను పక్కనపెట్టి కుటుంబ సభ్యులకు పాటుపడాలని అన్నారు పిల్లల జీవితాలను తల్లిదండ్రులు నాశనం చేయకుండా క్రమశిక్షణతో ముందుకు వెళ్తే వేసవికాలంలో పిల్లలు చేసే పనులను గుర్తుంచుకోవాలని వివరించారు ఫుడ్ పెట్రోలింగ్ చేస్తూ గ్రామాలలో పోలీస్ సేవలు విస్తృతంగా అందించే విధంగా పోలీస్ శాఖ ముందుంటుందని సిద్ధపల్లె గ్రామ ప్రజలకు సిఐ రాము తెలిపారు గ్రామసభలు పల్లెనిద్ర కార్యక్రమాలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళల రక్షణ కోసం శక్తి యాప్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కార మార్గం చేస్తామని సిఐ రాము గ్రామ ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి

## - నగరపాలక కమిషనర్ ఎస్ రవీ ంద్రబాబు



**కర్నూలు మున్సిపల్, మే 1, ప్రభాతవార్తః** నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, అవి లోపిస్తే సంబంధిత అధికారులదే బాధ్యత అని నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అన్నారు. గురువారం ఆయన కొత్తపేటలో నూతనంగా నిర్మించిన మురుగు కాల్వలను పరిశీలించారు. అంతకన్నా ముందు ఓల్డ్ కం ట్రోల్ రూం, పెద్దపడకాన, అంబేద్కర్ సర్కిల్ ప్రాంతాలను పారిశద్ధ్య పనులను పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మొత్తం రూ.44.47 కోట్లతో 330 రకాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని అందులో కొన్ని పూర్తి కాగ, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఈపనులన్ని పక్క నాణ్యత ప్రమాణాలతో చేపట్డడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈ సత్యనారాయణ, డిఈ గంగాధర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మునిస్వామి పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**గోనెగండ్ల,మే,1,ప్రభాతవార్త** ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గోనెగండ్ల సీఐ విజయభాస్కర్ అన్నారు.గురువారం సాయంత్రం గంజహళ్లి గ్రామ ప్రజలతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడారు.వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సీఐ మాట్లాడుతూ గ్రామాలలో కొంత మంది ఘర్షణలు లేపేందుకు చూస్తేంటారు వారి మాటలు నమ్మరాదన్నారు.గ్రామాలాలో ఆసాంఘిక కార్యక్రమాలు జరిగుతూ ఉంటే వాటిని మా దృష్టికి తీసుకురావాలన్ని గ్రామాలస్థులకు సూచించారు.ద్వీచక్రవాహనాలలో ప్రయాణించే సమయంలో తప్పక రోడ్డు జాగ్రత్తలను పాటించాలని కోరారు.ఇటీవల సైబర్ క్రైమ్స్ పెరుగుతున్నాయని వాటి పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,యువకులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే కేసు నమోదు

**గోనెగండ్ల,మే,1, ప్రభాతవార్త** మద్యం తాగి వాహనాలు నడిపితే వారిపై కేసులు నమోదు చేస్తామని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో కోర్టు రూ.10వేలు వరకు జరిమాన విదించ వచ్చేనని గోనెగండ్ల సీఐ విజయభాస్కర్ అన్నారు.ఆయన సాయంత్రం ఎమ్మిగనూరు,కర్నూలు ప్రధాన రహదారి లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు.వాహనాలను నిలిపి డ్రైవర్‌లను పరీక్షించారు.ఐదు మంది పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు.అలాగే 10మందిపై ఈ చలనా కేసులు నమోదు చేశారు.ఈ సందర ్భంగా సీఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసు నమోదు చేస్తామని మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలు తీసే ప్రమాదం ఉందని జిల్లా ఎస్పీ ఎమ్మిగనూరు డీఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు ,నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# చిప్పగిరి ఎస్సైగా ఏపీ శ్రీనివాసులు బాధ్యతలు



**చిప్పగిరి, మే, 01, ప్రభాతవార్త** చిప్పగిరి మండల ఎస్సైగా ఏపీ శ్రీనివాసులు గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల బదిలీల్లో భాగంగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ సతీష్ కుమార్ ను కర్నూల్ కు బదిలీ చేయడంతో, కోడుమూరు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఏపీ శ్రీనివాసులను చిప్పగిరి ఎస్సైగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఎట్టకేలకు చిప్పగిరి ఎస్ఐగా ఏపీ శ్రీనివాసులు విధులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడితే సహించేది లేదన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో శాంతిభద్రతలు పరిరక్షణ ధ్యేయంగా విధులు నిర్వహిస్తామన్నారు. మట్కా పేకాట పై ఉక్కు పాదం మోపుతామన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు.